**E.O.D.H. BOOKLET NO: 5**

# ఎత్తబాటుకు ముందుగా కుమ్మరింపు (కడవరి వర్షం) యొక్క అవసరత–II

***రోమా 8:10-11 క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాప విషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలో నుండి క్రీస్తు యేసును లేపిన వాడు చావునకులోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును.***

***యెహాను 3:34 < ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలత లేకుండ ఆత్మ ననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును.>***

***రోమా 8:29-20 < దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరిచూచుచు కనిపెట్టుచున్నది. ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి,దేవుని పిల్లలు పొందబోవు మహిమ గల స్వాతంత్రము పొందుదను నిరీక్షణకలదై, స్వేచ్ఛగా కాక దానిని లోపరిచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను.>***

చదవబడిన ఆయన వాక్యమునకు దేవుడు తన ఆశీర్వాదము జత చేయును గాక ఆమేన్!

ఓ, దేవుని యొక్క ఆశీర్వదింపబడిన వాక్యము! ఎంత మంది వారి పరిశుద్ధ గ్రంథమును తీసుకొని చదువుదురో నాకు తెలియదు గాని లేఖనములు చదువుట ఎంతో మధురముగా ఉండునని నేను మీకు చెప్పుచున్నాను. ఇది చాలా అద్భుతమైనది. ఎందుకనగా మనకివ్వబడిన వాగ్దానములు గూర్చి మనము చదువుట ఎంతో అద్భుతమైన విషయము.

రాబోవుచున్న పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి నేను ఇప్పడు ఇచ్చట కొన్ని విషయాలను కలసికట్టుగా ముడిపెట్టబోవుచున్నాను మరియు అవి మనలను మరి కొంత లోతుగా నడిపిస్తాయి. ఈ విషయములు తెలియని కొంత మందికి ఇవి ప్రయోజనకరముగా ఉండును. పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చి ఈ కొద్ది, చిన్న విషయాలను అర్థము చేసుకొనుటకు ప్రయత్నించండి.

**ఎత్తబడే ముందుగా పరిశుద్ధాత్మ కుమ్మరింపు యొక్క అవసరత!** ఎత్తబడే ముందుగా మరియెక పరిశు ద్ధాత్మ కుమ్మరింపు యొక్క అవశ్యకత ఉన్నది. దీనిని ఇప్పడు మనము నిశ్చయించుచున్నాము మీలో చాలా మంది సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిన కొన్ని కొటేషన్లతో పరిచయం కలిగియున్నారని భావిస్తున్నాను.

## <u>నూతన కుమ్మరింపు యొక్క అవసరత</u>

✶ **ప్రవక్త మాట**: " ఈ కాలము 20వ శతాబ్దపు ఆరంభములో ప్రారంభమైనది. ఈ యుగములో గల సంఘము పెంతుకోస్తు వద్ద ఉన్న నిజ వధువు సంఘము వలె ఉండవలసి ఉన్నది. ఒక చలింపచేయు శక్తి మరలా రావలసిన అవశ్యకత ఉన్నదని మనము ఎరుగుదుము. విశ్వాసులు దీనిని వారి ఆత్మలలో దానిని గ్రహించారు మరియు మొదటి శతాబ్దములో ఉన్నటువంటి దానినే అనగా ఒక నూతన కుమ్మరింపు కొరకు వారు దేవునికి మొఱ్ఱపెట్టుట ప్రారంభించారు." ( సంఘకాలములు పేజీ -377 ).

## <u>కడవరి కదిలింపచేయు (చలింపచేయు) శక్తి - అది 1906 లో రాలేదు</u>

✶ **ప్రవక్త మాట**: " అనేక మంది భాషలతో మాట్లాడుచుండగా మరియు ఆత్మ యొక్క వరములను ప్రదర్శించుచుండగా జవాబు వచ్చినట్లుగా మనము చూస్తున్నాము. మనము చాలా కాలముగా ఎదురుచూస్తున్న <u>పునరుద్ధరణ</u> ఇదియే అని నమ్ముచున్నారు. అయితే ఇది అది కాదు... కావున పునరుద్ధరణ మరియు ఎత్తబాటు కొరకు కడవరి చలింపచేయు శక్తిగా <u>భావిస్తున్నటువంటిది</u> ఇంకా రాలేదు. (సంఘకాలముల గ్రంథము, 10వ అధ్యా॥ పేజీలు 377- 378).

**ఆమె యొక్క చిత్తములో పెంతుకోస్తు యొక్క సంపూర్ణత ఉంటుంది**

✶ **ప్రవక్త మాట**: 379-1, ఆమె యొక్క చిత్తములో పెంతుకోస్తు యొక్క సంపూర్ణత ఉంటుంది... ఇది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుగా ఉంటుంది. యోవేలు 2:23-26లో దానిని గూర్చియే చెప్పబడినది. (సంఘకాలములు గ్రంథము 10వ అధ్యా॥ ).

**దేవుడు సంఘమును పెంతుకోస్తుకు మరలా తీసుకు వెళ్తాడు**

✶ **ప్రవక్త మాట**: పెంతుకోస్తు వద్ద ఆదిలోని సంఘము వద్దకే దేవుడు ఈ సంఘమును మరలా తీసుకువెళ్తాడు. దేవుడు మరలా ఒక కొత్త సంఘమును స్థాపించడు గాని ఆయన ప్రారంభములో ఏదైతే విత్తనాలు విత్తి, స్థాపించాడో మరలా దాని వద్దకే దీనిని తీసుకు వెళ్తాడు. ఆయన దీనిని 23వ వచనములో చెప్పబడినట్లుగా ఉపదేశము లేక తొలకరి వర్షముగా చేయుచున్నాడు. పర్యవసానంగా పంట వర్షము లేక ఎత్తబడే విశ్వాసము వస్తుంది. (సంఘకాలముల గ్రంథము 10వ అధ్యా॥, పేజీ - 379-380).

# కుమ్మరింపు - ఎత్తబాటుకు ఖచ్చితంగా అవసరం

దేవుని యొక్క వాగ్దానమును గూర్చి ప్రసంగించుటకు నేను ఎన్నడూ అలసిపోలేదు మరియు సొమ్మసిల్లిపోలేదు. అవును, దేవుని యొక్క వాగ్దానము అది వచ్చే వరకు మనము ప్రసంగించెదము. అది వచ్చిన తర్వాత కూడ దేవుని వాగ్దానమును గూర్చి ఇంకా మనము మాట్లాడుకొనెదము అనగా ఇదియే విలియమ్ బ్రాన్‌హాం గారి ద్వారా ముందుగా ప్రవచించబడిన వాగ్దానమని, ఇదియే పాస్టర్ లీ లాంబర్ట్ గారి ద్వారా మాట్లాడబడినదని ఇదియే సహో॥ Parylla గారి ద్వారా పలుకబడినది, ఇదియే పాస్టర్ మఫీ ద్వారా మాట్లాడబడినది, ఈ పరిశుద్ధాత్మ కుమ్మరింపు శక్తిని గూర్చియే మేము మీకు సంవత్సరములు తరబడి చెప్పచున్నామని ప్రకటించెదము.

మేము ఈ విషయాలన్నింటి గుండా వచ్చి మరియు ప్రభువు సహజాతీతముగా పరిశుద్ధాత్మ కుమ్మరింపు మీద ఈ వర్తమానాలను తేవటం మరియు మేము ఈ విషయాలను ముడిపెట్టటం బహుషా దేవుని పిల్లల కొరకు ఒక చిన్న మేఘంలాంటి సమూహం మరియు మన సహోదరులకు అవతలనున్న వారు కూడా వీటికి సాక్షి సమూహాలుగా ఉన్నారు. ఇప్పడు నేను పరిశుద్ధాత్మ కుమ్మరింపు మీద మరియు ఎత్తబాటు మీద ప్రత్యేకంగా బోధించాలనుకుంటున్నాను.

ఇప్పడు చూడండి, ఎత్తబాటు మీద మనము చాలా కాలముగా ఆ పదాన్ని వింటున్నాము అనగా మనము సంస్థలో ఉన్నప్పటి నుండి దానిని గూర్చి వింటున్నాము. అయితే ఎత్తబాటుని విశ్వసించని కొన్ని సంఘములు కూడ ఉన్నవి. అయితే ఎత్తబాటు అనే పదం బైబిలులో లేదు. గాని ఎత్తబాటు ఉండునని దానికి మద్ధతునిచ్చే లేఖనములు పరిశుద్ధ గ్రంథములో అనేకమైనవి కలవు. ఎత్తబాటు అనగా అంత్యకాల సంఘమును (క్రీస్తు యొక్క వధువును), నిద్రించిన పరిశుద్ధులతో కలసి రహస్యముగా పట్టుకొనిపోవుట. ఈ విషయము సంపూర్ణ సువార్త సంఘముగా తమనుతాము పిలుచుకున్న వారి మధ్యనూ, పెంతుకోస్తులు మరియు యెహోవా సాక్షులు మధ్యను ఎంతో ప్రసిద్ధిగాంచిన అంశమైయున్నది. చాలా సంవత్సరముల తరబడి వీరు ఎత్తబాటు కొరకు ఎదురుచూస్తున్నారు. ఎత్తబాటును చిత్రీకరిస్తూ గీచిన ఒక చిత్రమును నేను చూశాను. దానిలో ఎత్తుమడాల చెప్పలతో ఉన్న స్త్రీలు, చిన్న లంగాలతో ఉన్న స్త్రీలు మరియు జుత్తు కత్తిరించుకొనిన వారు, వారంతా ఎత్తబాటులో ఎత్తబడినట్లుగా ఆ చిత్రములో నున్నది. అటువంటి స్థితిలో ఉండి, వారు ఎత్తబాటులోనికి వెళ్లుటకు ఆశిస్తున్నారు. చూచారా? ప్రియమైన వారలారా, ఎత్తబాటు అనేది ఒక భయంకరమైన విషయమండి. ఎత్తబాటు అనేది అటువంటి పాపులు కొరకు మాత్రము కాదు; అది నామకార్ధ సంఘ సభ్యులు కొరకు మాత్రము కాదు; పరిశుద్ధ గ్రంథము చెప్పచున్న రీతిగా నడవని ప్రజలు కొరకు మాత్రము కాదు.

దేవుడు ఒక ప్రవక్తను పంపించాడు. ఆయన పేరు విలియం బ్రాన్‌హాం గారు, ఆయన మలాకీ 4:5-6 లోనున్న ఏలియా యొక్క ఆత్మతో అభిషేకించబడ్డాడు. ఈ లేఖనము విలియం బ్రాన్‌హాం గారి జీవితంలో నెరవేరినది.

అయితే ఇదివరకే మనందరి మధ్య ఇది పరిష్కారమైన ఒక విషయం. మనము ఆ వర్తమానము యొక్క విశ్వాసులము. ఆ ప్రవక్త యొక్క వర్తమానములో, ఎత్తబాటుకు ముందుగా పరిశుద్ధాత్మ యొక్క మరియొక కుమ్మరింపు వాగ్దానము ఉన్నదని చెప్పబడినది. ఆ వర్తమానమును తృణీకరించిన ప్రజలు మరియు ఎత్తబాటుకొరకు ఆ వాగ్దానము ముందు వరకు కొనసాగినది కావున దాని గూర్చి వారు నిరాశలో పడ్డారు.

వారంతా అనుకొనుచున్నదేమనగా, ఈ పెంతుకోస్తు ప్రజలంతా సంపూర్ణ సువార్త ప్రజలుగా పిలుచుకొనుచున్న ప్రజలంతా ఫ్యాంట్‌లు ధరించుకొని, (స్త్రీలు) వారి జుట్టును కత్తిరించుకొని వ్యభిచారములో జీవిస్తూ మరియు టి.వి, రేడియో చూస్తూ ఎత్తబాటులోనికి వెళ్లుటకు ఆశిస్తున్నారు!

ఆ సేవకులు ప్రజలను సొదొమ మరియుగొమొఱ్ఱాకు తీసుకువెళ్తున్నారు, వారు వ్యభిచారములోను మరియు జారత్వములోనూ జీవిస్తున్నారు. వారంతా ధన పిశాచి గుంపువారు అయితే ఇట్టి వారంతా ఎత్తబాటులోనికి మేము ఏ రోజైనా వెళ్లిపోతాము అనుకొంటున్నారు. అయితే అటువంటి దానిని గూర్చి మనము ఇప్పుడు మాట్లాడుట లేదు. దానికంటే మరి గొప్ప దానిని గూర్చి మనము ఇప్పుడు మాట్లాడబోవుచున్నాము.

ఎత్తబాటు అనేది మర్మముగా పట్టుకొనిపోవుట అయితే ఇది క్రైస్తవుల కొరకు మాత్రమే. మీరు ఈ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపును ముందుగా పొందుకొనవలసియున్నారు. లేనిచో మీరు ఎత్తబాటులోనికి వెళ్లలేరు. అదియే కుమ్మరింపు యొక్క ఉద్దేశ్యము.

గమనించండి, ఇచ్చట (వెస్ట్ ఇండీస్‌లో) గానీ లేక ప్రపంచములో మరెచ్చటగానీ ఉన్న మీరు ఎత్తబాటుకొరకు ఎదురుచూస్తూ, అది ఈ దినాలలో ఏ దినమైనా సరే వస్తుంది అని భావించినచో అప్పుడు మీరు మోసపోయియున్నారని అర్థము. ఎందుకనగా ఎత్తబాటుకు ముందుగా వేరే ఇంకొకటి అవసరమైయున్నది. నేను మాట్లాడుచున్న ఈ సత్యము గూర్చి I థెస్స 4:16, I కొరింథీ 15:51 ఎత్తబాటును గూర్చి లేక రహస్యముగా పట్టుకొనిపోవుట మరియు పునరుత్థానము గూర్చి చెప్పుచున్నది.

***I థెస్సలొనీకయులకు 4:16-17 < ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోనూ, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడ ఉందుము.>***

***I కొరింథీయులకు 15:51-54 < ఇదిగో మీకు మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించము గాని నిమిషములో ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము, బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు, విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును.>***

సమస్త సంఘశాఖలూ ఎత్తబాటు విషయములో కొన్ని కొన్ని తేదీలు నిర్ణయించి ప్రజలను చాలా మోసగించాయి ఉదా॥ యెహోషువా సాక్షులు వారు సెవెంత్‌డే ఎడ్వంటిస్ట్ వారు మరియు మిగతా సంఘశాఖల వారు అదే సంఘశాఖల యొక్క ఆత్మ నేడునూ వర్తమానములోనికి వచ్చియున్నది. కావున వీరు కూడ ఎత్తబాటుకు తేదీలు నిర్ణయించుచున్నారు అలా వారు 1970 సం॥లో ఎత్తబాటులోనికి మనము వెళ్లిపోవుదమని చెప్పిరి మరియు 1973లో వేరొక తేదీని నిర్ణయించిరి; అయితే చూడండి, ఇవన్నియూ విఫలమైనవి, ఎందుచేతననగా వీరు ఎత్తబాటులోనికి వెళ్లలేకపోయారు కారణమేమనగా ఎత్తబాటులో వెళ్లటానికి పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాలేదు గనుక.

మీరు ఎత్తబాటు కొరకు ఎదురుచూస్తూ కూర్చొని మరియు అది ఎలా రాబోవుచున్నదో తెలియనిచో అప్పుడు మీరు పెద్ద మోసములోనున్నారు. అంతే గాక ఈ వర్తమానములోనున్న అధిక సంఖ్యాకులైన వర్తమానపు అనుచరులు

కూడ ఏ క్షణములోనైనా ఎత్తబాటు వస్తుంది అని భావిస్తున్నారు. అందునిమిత్తమే వారు వేటాడుటకు, చేపలుపట్టుటకు సమయము వెచ్చిస్తూ ఎత్తబడే వరకు సొదొమ గొమొఱ్ఱాలో దొర్లుచున్నారు.

## పదిమంది కన్యకలు యొక్క విశ్వాసం కుమ్మరింపు ద్వారా నిశ్చయమైనది

ఖచ్చితముగా నేడు ఈ వర్తమానమును వెంబడించుచున్న ప్రజలలో రెండు రకాలైన గుంపువారు ఉన్నారు. ఒక గుంపు వారేమో ఎత్తబాటు కొరకు ఎదురుచూస్తూ లవొదికయ స్థితిలోనున్నారు. మరియొక గుంపు వారేమో పరిశుద్ధాత్మ కుమ్మరింపు వైపు కొనసాగుతున్నారు. ఎందుచేతననగా ఎత్తబాటులో వెళ్లుటకు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు ఆవశ్యకతను గూర్చి వారు అర్థము చేసుకున్నారు. దానిని గూర్చియే సహో॥ బ్రాన్‌హాం గారు కూడా పోరాటం చేశారు మరియు దానిని గూర్చియే సహో॥ లాంబర్ట్ గారు కూడా పోరాటం చేశారు. ప్రవక్త యొక్క పోరాటమేమనగా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు లేకుండా మనము ఎత్తబాటులోనికి వెళ్లలేమని. ఎత్తబాటు సంభవించేముందుగా వధువు కొరకు శక్తి మరియు ఉజ్జీవము ఎంతో అవసరమని కొన్ని వందల కొలది ప్రవక్త మాటలు బోధించుచున్నవి.

***మత్తయి 24:14 < మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్షార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తరువాత అంతము వచ్చును.>***

కావున, ఎత్తబాటుకు ముందుగా గొప్ప సూచనలు జరుగును; మరియు ఎత్తబాటుకు ముందుగా నెరవేరవలసిన కొన్ని లేఖనములున్నవి. అయితే ప్రజలు వారికి తెలియని అంధకారములో అలా కూర్చొని, ఎత్తబాటు కొరకు ఎదురు చూస్తున్నారు. ఈ కాల వర్తమానమును వెంబడించుచున్న మరియొక గుంపు ప్రజలు మాత్రము నిరాశతో ఎదురు చూస్తున్నారు.

మత్తయి సువార్త 25వ అధ్యాయంలో రెండు రకాలైన గుంపు ప్రజలు అనగా బుద్ధిగల కన్యకలు మరియు బుద్ధిలేని కన్యకలు (రెండు గుంపులు)ను నేను చూడగలుగుతున్నాను. అయితే విషయమేమనగా బుద్ధిలేని కన్యకలు తలంచుచున్నదేమనగా వారు దానికి ఇది వరకే సిద్ధమయ్యారు, సర్దుకొని, ముద్రించబడి వెళ్లిపోవుటకు సిద్ధంగా ఉన్నామని తలంచుకొన్నారు అయితే చివరి క్షణం వరకు వారు అలాగే తలంచారు కానీ వాస్తవముగా రెండో గుంపుకు చెందిన కన్యకలు మాత్రమే సిద్ధమయ్యారు. మరియు ఈలోగా పెండ్లి కుమారుడు వచ్చెను సిద్ధపడినవారిని తీసుకొనిపోయెను మరియు ద్వారము మూసివేసెను.

ద్వారము బయట నుండి బుద్ధిలేని కన్యకలు అరుస్తూ, తలుపు తట్టుచూ మరియు మమ్ములను కూడ లోనికి రానివ్వండి అని మొఱ్ఱపెట్టారు అయితే వారు ఇది వరకే మోసగింపబడ్డారు. వారు ఆ ముద్ర (సూచన)ను తప్పిపోయారు ఎందుకనగా ప్రవక్త ద్వారా బోధింపబడిన ఈ వాగ్దానము గూర్చి వారు తప్పిపోయారు. మలాకీ 4:5,6 ద్వారా అతిగట్టిగా బోధింపబడిన ఈ వాగ్దానమును ముందుగా ఇంకొక సారి పరిశుద్ధాత్మ కుమ్మరింపు యొక్క అవసరత మనకు ఉన్నదని ప్రతీ ఒక్కరూ గుర్తించవలెను.

## ఎత్తబాటు కొరకు ప్రస్తుతం ఏ ఒక్కరూ అర్హులుగా లేరు

ఈ విషయాల మీద నిశ్చయత కలిగిన ప్రజలము మనమే ఎందుకనగా శక్తి మరలా రావలసియున్నదని మనము నమ్ముచున్నాము. ఈ విషయములను మనము ఒక వరుసలో చూడవలెనని ఆశిస్తున్నాము మరియు దేవుని వాక్యములో ఇది ఎంత స్పష్టముగా ఉన్నదో మీకు చూపించవలెనని కోరుచున్నాను సర్వ ప్రపంచముతో కూడ ఇక్కడనున్న మీరు కూడ ఈ యొక్క విషయము తెలుసుకొనండి అదేమనగా ఇప్పడు సమస్త సంఘము ఎత్తబాటులోనికి వెళ్లుటకు శక్తిగల ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపును ఇంకా పొందుకొనలేదు అయితే దానిని పొందుకుంటామని మనకు వాగ్దానము చేయబడెను. ఈ విషయము స్థాపింపబడును గాక.

<u>సంఘకాలముల గ్రంధములో ప్రవక్త, సహో॥ బ్రాన్‌హాం గారు మాట్లాడిన ఈ యొక్క మహా శక్తిని ప్రస్తుతము</u>

సర్వ ప్రపంచములో ఏ ఒక్క సంఘము గాని లేక ఏ ఒక్క వ్యక్తి గాని పొందుకొనలేదు (కదిలించే గొప్ప శక్తి మరలా రావలసిన ఆవశ్యకత ఉంది - WMB). ఇచ్చట కూడియున్న మేము కూడ అనగా E.O.D.H పరిచర్యను నమ్ము విశ్వాసులం కూడ ఆ శక్తిని కలిగిలేము. ఎత్తబాటులో శక్తితో వెళ్లుటకు ఆ యొక్క శక్తిని ఏ సంఘముగాని లేక ఏ వ్యక్తి గాని ఇంకా కలిగిలేడు. నేను ఈ విషయములో అతి ధైర్యముగా చెప్పచున్నదేమనగా ఆ ఎత్తబాటు ఈ నిమిషంలో వచ్చినచో ఇచ్చట ఉన్న నా సంఘంలోని విశ్వాసులలో ఏ ఒక్కరు కూడా ఎత్తబడలేరు. ఎందుకనగా ఆ ఎత్తబాటు కొరకు ఏ వ్యక్తి కూడ ఇంకా అర్హత సాధించలేదు. దీని విషయంలో దేవుని ప్రవక్త చెప్పినదేమనగా:

* **ప్రవక్త మాట: 27,...** దేవుని కుమారులు మనము ఎచ్చటకైనా వెళ్లేముందుగా ప్రత్యక్షపరచబడవలసియున్నారు. (ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులు 60-0518).

## మనము పరిశుద్ధాత్మను కలిగియున్నాము - అయినప్పటికీ ఎత్తబాటు కొరకు శక్తి కావల్సియున్నది

ఎత్తబాటులో వెళ్లుటకు అట్టి రకమైన శక్తిని ప్రస్తుతం ఈ భూ ప్రపంచము మీద ఏ ఒక్క సంఘము కూడ కలిగిలేదు. ప్రియులారా, ఆ ఎత్తబాటు చాలా దగ్గరగా ఉన్నచో, మనము దానికి శక్తిని కలిగిలేము కావున దానిని పొందుటకు మనము ఆతురత పడవలసియున్నాము. ఇప్పడు ఈ యొక్క ప్రసంగము బోధించుటకు కారణమేమనగా దానిని పొందుకొనుటకు మీరు ఎంతగానో ప్రార్థనలోనికి వెళ్లవల్సియున్నారు, మరియు దేవుని ఆత్మను సందర్శించ వలసియున్నారు మరియు మీ జీవితాలను హృదయాలను శుద్ధి చేసుకొని మేడ గది అనుభవంలోనికి వెళ్లవలసియున్నారు. కావున ఇప్పడు మనము కలిగియున్న శక్తికంటే అధికమైన శక్తిని ఇంకా మనము కలిగి ఉండవలసియున్నది.

మనము ఈ రీతిగా మాట్లాడునప్పడు ప్రజలు భావించుచున్నదేమనగా అయితే మనకు ఇప్పడు పరిశుద్ధాత్మ లేదా? అని వారు ప్రశ్నించుచున్నారు కాని మనము ఇప్పడు పరిశుద్ధాత్మను కలిగియున్నాము. అవునండి. ఏ ఒక్కరికీ ఇప్పడు పరిశుద్ధాత్మ లేదు అని మనము ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు అయితే ఇది సత్యము కాదు. అయితే నేను నమ్ముచున్నదేమనగా మనము ఇప్పడు ఇతర వర్తమాన అనుచరుల కంటే మరి ఎక్కువైన పరిశుద్ధాత్మను కలిగియున్నామని నమ్ముచున్నాను. మన మధ్యలో పరిశుద్ధాత్మ యొక్క శక్తి కదులుచున్నదని మరియు గొప్ప క్రీస్తు మరియు ప్రభువు ఉన్నాడని నమ్ముచున్నాను. నేను నమ్ముచున్నదేమనగా బలిష్ఠుడైన దూత ప్రకటన 10:1 మన యొద్దకు వస్తూ తన యొక్క గొప్ప శక్తితో కదులుచూ ఉన్నాడు.

కావున ఇప్పడు, పరిశుద్ధాత్మ లేదని మనము తృణీకరించుటలేదు. మనము పరిశుద్ధాత్మ ద్వారా రక్షించబడియున్నాము. మనము పరిశుద్ధాత్మ ద్వారా బోధిస్తున్నాము. మనము పరిశుద్ధాత్మ ద్వారా పాడుచున్నాము; మనము పరిశుద్ధాత్మ ద్వారా జీవిస్తున్నాము.

***రోమా 8:9** < .... ఎవడైననూ క్రీస్తు ఆత్మలేనివాడైతే, వాడు ఆయన వాడు కాదు.>*

అయితే మనము ప్రభువుకు చెందిన వారము; దేవుని యొక్క ఆత్మ మనలోనున్నది; మనము ఆత్మ మూలముగా మరలా జన్మించాము అయితే మనము మాట్లాడుచున్నదేమనగా ఎత్తబాటుకు ముందుగా సంఘమునకు వాగ్దానము చేయబడిన దేవుని యొక్క వాగ్దానము గూర్చి మాత్రమే మాట్లాడుచున్నాము. ఎత్తబాటుకు ముందుగా మనకు శక్తి అవసరమనే వాస్తవాన్ని నేను లంగరువేస్తున్నాను.

## ఉజ్జీవము కొరకు శక్తి

ఇప్పడు పిల్లలు ఒక వేళ ఈ విషయము అర్థముచేసుకొనలేక పోయినచో అనగా పిల్లలారా మీరు ఎత్తబాటును గూర్చి విన్నారా? అయితే నేను మీకిప్పడు చాలా సామాన్యముగా దీనిని వివరించబోతున్నాను. ఎత్తబాటు జరగడానికి

ముందుగా వధువు యొక్క ఉజ్జీవము రావలసియున్నది అనగా ఆ ఉజ్జీవము ప్రతీ సంస్థలో నుండి వధువును బయటకు పిలుచును లోకములో నుండి మరియు సహో॥ బ్రాన్‌హాం వర్తమానమును వెంబడించు మిశ్రిత జనాంగము నుండి ఆ ఉజ్జీవము వధువును బయటకు పిలుచును. ఒక సహజాతీతమైన శక్తితో పెండ్లికుమార్తె యొక్క ఉజ్జీవము రాబోవుచున్నది.

**<u>వధువు యొక్క ఉజ్జీవము - దాని కొరకు మనము ఎదురుచూస్తున్నాము- ఆయన దానిని వాగ్దానము చేసెను - ఆయన దానిని పంపిస్తాడు</u>**

* **ప్రవక్త మాట**: 253-2 (182), వధువు ఇంకా ఆ ఉజ్జీవమును కలిగిలేదు మనము దానికొరకు ఎదురుచూస్తున్నాము. అయితే ఆమెను మరలా మేల్కొలుపుటకు ఆ యొక్క తెలియబడని ఏడు ఉరుములు దోహదం చేస్తాయి. ఆయన దానిని పంపిస్తాడు. ఆయన దానిని వాగ్దానము చేసాడు. (మూడవ ముద్ర 63-3020).

**<u>మరియొక ఉజ్జీవము - అది ఒక వాగ్దానము</u>**

* **ప్రవక్త మాట**: **4,** నేను వృద్ధుడనగుచున్నాను. అయితే నేను భావిస్తున్నదేమనగా మరియొక ఉజ్జీవము ఉంటుందా; ఇంకోసారి నేను దానిని చూసెదనా? మరియు గుర్తించుకొనండి, పశ్చిమము నుండి తెల్లని గుర్రము మీద స్వారీ చేయువాడు వచ్చుచున్నాడు. మనము ఈ త్రోవను మరలా త్రొక్కెదము అది నిజము. మనము సిద్ధమగుచుండగా, అది ఒక వాగ్దానమైయున్నది. (దేవుడు ఏర్పాటు చేసిన ఒకే ఆరాధన స్థలము 65-1128 ఉ॥).

అది ఎలా రాబోవుచున్నది? అది కేవలం మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారానే వచ్చును.

**<u>అభిషేకము సంఘమును కొట్టును - శక్తి, ఉజ్జీవము ప్రపంచమును కదిలించివేస్తుంది</u>**

* **ప్రవక్త మాట**: E-62, ఆ అభిషేకము సమస్త సంఘమునూ తాకును... కేవలం ఒక మాట ద్వారానే రోగులు స్వస్థత నొందెదరు; గుడ్డివారు చూచెదరు; చెవిటి వారు వినెదరు; చనిపోయిన వారు లేపబడెదరు; మరియు దేవుని యొక్క శక్తి జీవము గల దేవుని సంఘమునకు సర్వ ప్రపంచమునూ కదిలించివేయును... మరియు సర్వ ప్రపంచమును కదిలించివేసే ఒక ఉజ్జీవము ప్రారంభము కాబోవుచున్నది. నేను దానిని నమ్ముచున్నాను. (ఈ పర్వతముతో మాట్లాడుము 59-1123).

అందునిమిత్తమే మీరు భూమి మీద ఏ చోటును కూడా ఇందు నిమిత్తమే ప్రస్తుతం ఉజ్జీవమును చూచుట లేదు. ఎవరో ఒకరు స్వస్థత పొందుట గూర్చి మీరు విన్నారు ఆ తరువాత ఓ సహోదరుడు స్వస్థత పొందాడు. దాని కొరకు దేవునికి వందనములు ఎవరో ఒకరు రక్షింపబడ్డారు, వారు నాట్యము చేశారు మరియు పాట పాడారు, మరియు ప్రభువుకు స్తుతులు చెల్లించారు అయితే చూడండి, అపొస్తలుల కార్యములు గ్రంధములో చేసినట్లుగా దేవుని యొక్క శక్తిని ప్రదర్శించ లేకపోవుచున్నారు.

సహో॥ బ్రాన్‌హాం గారు దేవుని యొక్క శక్తిని ప్రదర్శించునట్లుగా వారు ప్రదర్శించుట లేదు. దానిని ఒప్పకొనుటకు చాలా సిగ్గుపడుచున్నారు అయితే వాస్తవమేదనగా ఉజ్జీవము కొరకు వారు అటువంటి కదిలించే శక్తిని కలిగిలేరు ఎందుకనగా అది కేవలం మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారానే వస్తుంది. శక్తి దిగివచ్చేటంత వరకు మీరు ఏ విధమైన ప్రదర్శనలు చేయలేరు. శక్తి రావలసియున్నది. మనకు వాగ్దానము చేయబడిన ఆ మహా శక్తి ఆ ఉజ్జీవమునకుముందు రావలసియున్నది. ఈ ఉదయకాలములో ఒక వ్యక్తి నాకు వ్రాసినదేమనగా, ఏ ఒక్కరికీ సద్గుణాలు లేవని నేను నమ్ముచున్నట్లుగా మరియు సూచనలు మరియు అద్భుతాలు మరియు ఆశ్చర్య కార్యాలలో నాకు నమ్మకము లేనట్లుగా అతడు నా గూర్చి ఆరోపిస్తున్నాడు. అయితే అది అబద్ధం. ఆయనకు నేను మరలా ఉత్తరం రాసి ఇలా చెప్పాను, నేను ఎక్కడ అలా చెప్పాను? ఒక వ్యక్తికి సద్గుణాలు లేవు అని నేను ఎక్కడ చెప్పాను? దయచేసి మరలా నాకు ప్రత్యుత్తరం ఇవ్వండి మరియు మీరు దానిని ఎక్కడ విన్నారో చెప్పండి అన్నాను.

"ఒక అధ్యక్షుని మీద నేరారోపణ చేయవద్దు". నేను చెప్పిదేమనగా, సూచనలు మరియు అద్భుతములు మరియు ఆశ్చర్య కార్యములను నమ్ముటలో నేను ఒక స్థిరమైన విశ్వాసిని మరియు <u>ఒక సహజాతీతమైన సంఘము</u>

రాబోతున్నదని నేను పోరాడుచున్నాను. అయితే నేను నమ్ముచున్నదేమనగా, ఆ యొక్క తలరాయి ఒక వ్యక్తి మీదకు వచ్చే ముందుగానే ఆ వ్యక్తి ఆ ఏడు సద్గుణాలను కలిగియుండవలసి ఉన్నాడు. నేను దేని కొరకైతే పోరాడుచున్నానో అనగా ఏదైతే నేను నమ్ముటలేదని వారు అబద్ధమాడారో లేక ఎక్కడో తప్పుగా చదివారో దానికొరకే నేను పోరాడుచున్నాను. అద్భుతముల మీద నాకు నమ్మకమున్నది!

ఆవశ్యకత లేక అవసరత అనే ఆ పదమును గూర్చి గుర్తుంచుకొనండి. ఈనాడు ప్రపంచ వ్యాప్తముగానున్న వర్తమానపు అనుచరులు మధ్య ఏ విధమైన ఉజ్జీవమును మనము చూడకపోవుటకు కారణమేమనగా వారు దీనిని ప్రదర్శించే ముందుగా సంఘమునకు వాగ్దానము చేయబడిన శక్తిని కలిగిలేరు గనుక అది అవసరం. ఇప్పుడు మనము కొన్ని స్వస్థతలను కలిగియున్నాము అయితే అవి విశ్వాసము ద్వారా మాత్రమే జరుగుచున్నవి మరియు అపొస్తలిక సంఘమువలె సమానమైన నిష్పత్తితో ప్రవక్త యొక్క పరిచర్యలో మాత్రమే జరిగియున్నవి. అది ఒక మాదిరికరమైన పెంతుకోస్తు.

## ఎత్తబాటుకు ముందుగా మొదటి పునరుత్థానము కొరకు శక్తి

ఎత్తబాటు సంభవించేముందుగానే నిద్రించిన పరిశుద్ధులు యొక్క పునరుత్థానము జరుగునని మీకు తెలుయునా? పరిశుద్ధుల యొక్క పునరుత్థానము తప్పక జరుగవలసియున్నది. I కొరింథి 15:51-52 ప్రకారముగా పునరుత్థానము తర్వాత పరిశుద్ధుల శరీరములు మార్పు జరుగును. గమనించండి శరీరము యొక్క మార్పు వేరు మరియు ఎత్తబాటు వేరు. గతించిన ఏడు సంఘకాలముల గుండా నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల యొక్క శరీరములను దేవుడు లేపుతాడు. అట్టి నిద్రించువారు పునరుత్థానము అయిన తర్వాత మాత్రమే జీవించిన దేవుని యొక్క పరిశుద్ధుల శరీరములు మార్పు చెందుతాయి. పునరుత్థానము మరియు శరీరము మార్పు తర్వాత వధువు రహస్యముగా ఎత్తుకొని పోబడుతుంది (ఎత్తబాటు).

మృతులను సమాధిలో నుండి లేపుటకు, సజీవుల యొక్క శరీరములు మార్చబడుటకు మరియు ఎత్తబాటులోనికి వెళ్లుటకు మనకు కదిలించే దివ్యమైన శక్తి అవసరం. ఇప్పుడు మనము కలిగియున్న ఈ శక్తిగాక అధికమైన గొప్ప శక్తి అప్పుడు మనకు అవసరం. కావున చలింపచేయు శక్తి (Dynamic Power) మనకు అవసరం. సంఘము మీదకి రావలసిన శక్తి ఇదియే అవసరమైయున్నది దీని కొరకే మనము పోరాడుచున్నాము.

మేము ఎక్కడ తప్పుగానున్నామో ఎవరో ఒకరు చూపించవలసిందిగా నేను కోరుచున్నాను. లేదండి, మేము సహో॥ బ్రాన్‌హాం యొక్క వర్తమానములో సరిగ్గానే ఉన్నాము. అయితే చూడండి, నేడు అనేక మంది అవిశ్వాసులు అబద్ధపు అభిషక్తులు, అవతారమెత్తిన దెయ్యములు వీరంతా కలసి మనతో పోరాటము చేయుచున్నదేమనగా వచ్చుటకు సంఘం ఇంకా ఏమి లేదని సమస్తమును ఇది వరకే గతించినది అని (All Is Over) అబద్ధాలు బోధిస్తున్నారు.

## భిన్నమైన బోధకులు దేవుని యొక్క శక్తిని తృణీకరిస్తారు

దీని కొరకే లాంబర్ట్ అనే ఆ దైవజనుడు (మలాకీ 4:5-6 వర్తమానము కొరకు మొట్టమొదటి సాక్షి ) తనను వారు చంపినంత వరకూ దానికొరకే పోరాటం చేశాడు. ఆది నుండి అతడు ఈ చివరి నుండి ఆ చివరి వరకు ఆయన కొట్టబడ్డాడు వారు అతనితో పోరాడి చెప్పినది ఏమనగా వారు ఇది వరకే పరిపూర్ణ ప్రేమను కలిగియున్నామని, వారిలో దేవుని యొక్క సర్వ సంపూర్ణతను కలిగియున్నామని మరియు ఇదివరకే సమస్తమును గతించినదని చెప్తూ పోరాటం చేసిరి.

గమనించండి, సర్వ ప్రపంచ వ్యాప్తముగానున్న కొంత మంది బోధకులు సమస్తమును గతించిపోయినది (All Is Over) అని ప్రకటిస్తున్నారు. అయితే వారిని బయలుపరుచుటకు E.O.D.H పరిచర్య ఇప్పుడు బయటకు వచ్చినది. వారు చెప్పుచున్నదేమనగా మనకు ఇంకా మిగిలిన ఒకే ఒక్క అంశము ఎత్తబాటు మాత్రమేనని మరియు వారు రాబోవుచున్న దేవుని శక్తిని తృణీకరిస్తున్నారు. అంత్యకాలములో కొంతమంది దేవుని యొక్క శక్తిని తృణీకరించు

ప్రజలు ఉందురని పరిశుద్ధ గ్రంథము అట్టివారిని గూర్చి చెప్పచున్నది.

***II తిమోతి 3:1&5 అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. పైకి భక్తి గల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము.***

ఈ లేఖనము పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చి రుజువు చేయుచున్నది ఇచ్చట ఏదో మరియొకటి జరగవలసియున్నది, అదియే పునరుత్థానము. ఎత్తబాటు ఇంకా సంభవించలేదు. కావున ఇప్పడే జరగవలసిన విషయమేమనగా మనము జీవిస్తుండగానే మన శరీరములు అమర్త్యతలోనికి మార్చబడవలసియున్నది. మన శరీరము అమర్త్యతలోకి మార్చబడిన పిమ్మట కూడ మనము భూ ఉపరితలం పైకి క్రిందకి కదులుతూ ఉంటాము అయినప్పటికీ ఇంకా ఎత్తబాటులోనికి వెళ్లినట్టు అర్థం కాదు కానీ ఎత్తబాటుకు మరికొద్ది కాలం ముందుగా జరగబోయే ప్రక్రియ.

## శరీరము యొక్క మార్పు మరియు ఎత్తబాటు, రెండు వేరు వేరు ప్రక్రియలు

ఇప్పడు అది నమ్మశక్యము కాని ఒక విషయముగా నేను భావించుట లేదు. ఎందుకనగా మన ప్రభువైన యేసు ఒక అక్షయమైన శరీరముతో, మార్చబడిన శరీరముతో వచ్చి నలువది దినాలు భూమి మీద సంచరించాడు (పైకి క్రిందికి వెళ్లుచూ) ఆయన అచ్చటకు వెళ్లి ఇలా చెప్పెను, “నేను ఒక ఆత్మ అని వారు అనుకొంటున్నారా ఈ రొట్టెను విరిచి, తిని నేను ఏమిటో మీకు చూపించెదను.” ఓ, అది ఒక అద్భుతమైనది కాదా? ఆయన చెప్పెను, నేను ఒక ఆత్మను కాదని మీకు చెప్పచున్నాను. నన్ను తాకండి ఎందుకనగా ఆత్మకు మాంసము మరియు ఎముకలు ఉండవు; అయితే నాకు మాంసము మరియు ఎముకలు ఉన్నవి. నేను ఈ రొట్టెను విరచి తినెదను. ఎందుకనగా ఒక ఆత్మ రొట్టెను తినలేదు.

ఆయన భూమి మీద నలువది దినాలు నడిచి తన శిష్యులతో వ్యవహరించి అటు పిమ్మట మాత్రమే ఎత్తబాటులోకి వెళ్లాడు. కావున శరీర మార్పు వేరు ఎత్తబాటు వేరు అని నేను నీకు చూపించబోవుచున్నాను.

అయితే మనము అట్టి మార్పు పొందిన శరీరములతో ఎత్తబాటుకు ముందు ఎంతకాలము భూమి మీద ఉంటామో నాకు తెలియదు అయితే నాకు తెలిసిన విషయమేమనగా దానికి ముందుగా పునరుత్థానము ఉంటుంది.

ఆయన చెప్పినదేమనగా, దేవుని పరిశుద్ధులు మొదటి పునరుత్థానములో లేవబడి, వారు భూమి మీద ముప్పది నుండి ముప్పై ఐదు దినాల వరకు ఉంటారని దేవుని ప్రవక్త చెప్పారు.

### <u>ఎవరైతే మృతి చెందియున్నారో వారు మొదటిగా బయటకు వస్తారు</u>

⋆ **ప్రవక్త మాట: 715-135,** 2వ థెస్స 5వ అధ్యాయం... క్రీస్తునందు మృతులైన వారు మొదట లేతురు, చనిపోయిన వీరికి కలుగు భాగ్యమేమనగా వారు మెట్టమొదటిగా బయటకు వస్తారు... పిమ్మట సజీవులై నిలిచియుండు మనము ఒక్క క్షణములో, రెప్పపాటున మార్పు చెందుదుము, మరియు ప్రభువును వారితో కలసి ఆకాశమండలంలోనికి మేఘముల మీద కొనిపోబడుదుము (దానియేలు యొక్క డెబ్బది వారములు 61-0806).

నేను ప్రవక్తను నమ్ముచున్నాను. ఎందుకనగా మనము కూడ మాదిరైయున్నాము. యేసు కూడ ఆ సమాధిలో నుండి లేచిన పిమ్మట నలువది దినాలు ఆయన భూమి మీద ఉండెను. కావున దేవుని పరిశుద్ధులు కూడ పునరుత్థానమై భూమి మీద ముప్పై నుండి ముప్పై ఐదు దినాలు సంచరిస్తారనడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే అక్కడ ఒక మార్పు ఉంటుంది... “ఒక్క క్షణములోనే, రెప్పపాటున...” మీరు చూచారా? మీరు తిరుగుచూ, బోధిస్తూ ప్రపంచ సంఘశాఖల సమాఖ్య నుండి ఎక్కడో దాగుకొనుచు ఉంటారు ఎందుకనగా WCC మనలను పట్టుకోవాలని గురి పెడుతూ ఉంటుంది.

ఆ సమయము వచ్చినప్పడు మన పైకి ఒక ఊడ్పు వస్తుంది. దానిని సహో॥ లాంబర్ట్ గారు “ ఏడు మహిమ తరంగాలుగా” పిలిచారు. ఏడు మహిమ తరంగాలు అక్కడ ఉండును - గొప్ప శక్తి రాబోవుచున్నది. నిన్ను అది తాకినప్పడు నువ్వు మార్పు చెందెదవు!

### మనపై ఊడ్పు మరియు నీవు మార్చబడతావు

★ **ప్రవక్త మాట: 934,** ఈ మర్త్యమైన శరీరాలు ఇక మరణము చూడవు, అయితే అకస్మాత్తుగా మనపై ఒక రకమైన తుడుపు (Sweep) వస్తుంది మరియు నీవు మార్చబడెదవు. గతములో అబ్రహాము ఎలా మార్పు చెందాడో నీవునూ అలా మారెదవు ముసలి వ్యక్తి నుండి యవ్వన వ్యక్తిగా మారుట, ముసలి బామ్మ నుండి యవ్వన స్త్రీగా మారుట (ప్రశ్నలు మరియు జవాబులు 64-0823 ఉ॥ ).

### ఆత్మ యొక్క తరంగం వెంబడి తరంగం - పునరుత్థానము నా ప్రజలను నేను ఎరుగుదును

★ **ప్రవక్త మాట**: 97, భూమి అంతా ఆయన యొక్క మహిమ తరంగం వెంబడి మహిమ తరంగం రాబోవుచున్నది. మరియు పరిశుద్ధుల యొక్క పునరుత్థానము జరగబోవుచున్నది అదే ఆత్మ యొక్క గొప్ప తరంగం కడపటి వాడు మొదటివాడగును మరియు మొదటి వాడు కడపటి వాడగును… అదియే పునరుత్థానము యొక్క క్రమము మరియు ప్రతీ తరము విజయవంతముగా బయటకు వచ్చును, అది వెళ్లిన రీతిగానే… నేను నా ప్రజలను ఎరుగుదును… ఆ తరువాత వ్యక్తి, నా తండ్రి ఆయన యొక్క ప్రజలను ఎరుగుదును (ఏడవ సంఘకాలములు 54-0512).

నా ప్రభువా, ఆ మార్పు యొక్క వాస్తవాన్ని మీరు ఆలోచించినచో! మనము ఆ యొక్క మార్పు యొక్క వాస్తవికతను గూర్చి ఇంకొక గంట సమయం ఆలోచిద్దాం! నేను అబ్రహాము మరియు శారాలను గూర్చి మాట్లాడుచున్నాను మరియు ఆ యొక్క బలమైన దేవుడు, బలమైన దూత క్రిందికి దిగి వచ్చెను! బలిష్ఠుడైన దూత భూమి మీదకు వచ్చియున్నాడని మీరు వినినప్పుడు అదియే మార్పు కొరకు సమయమైయున్నది.

అట్టి అద్భుతం ఇంత వరకు జరగలేదు, అయితే అబ్రహాము మరియు శారాలు యవ్వనస్థులుగా మార్చబడిన నుండి మరలా ఇంత వరకు అలాంటిది జరుగలేదు! ప్రియులారా అది ఒక అద్భుతం! వారు అచ్చట వారి యొక్క గుడారములోనున్నారు, అబ్రహాము ఆ ద్వారమునకు ముందునున్నాడు మరియు ఆ సమయములో వారు బయటకు నడిచి వెళ్లుచుండగా యవ్వనస్థులుగా మార్చబడ్డారు - ముసలి పురుషుడు మరియు ముసలి స్త్రీ మాయమైపోయారు! అయితే అచ్చట గల అవిశ్వాసులు ఆ పాత ముసలి వ్యక్తి కొరకు మరియు బామ్మ కొరకు ఏమయ్యారోనని ఎంతో కాలము వెతికియుండే ఉంటారు. అయితే అది ఒక అద్భుతం!

మనము ఎత్తబాటుని గూర్చి మాట్లాడునపుడు, ప్రభువు తన యొక్క శక్తితో వచ్చి పిమ్మట మన యొక్క శరీరములను మార్చుతాడు అని మనము నమ్ముచున్నాము. ఈ విషయము మనలాంటి ముసలి వ్యక్తులకు ఎంతో సంతోషం కలిగిస్తుంది కదా! ఓ, అవునండి! ముప్పై లేక నలభై సంవత్సరముల నుండి ముదుసలి లక్షణాలతో బాధపడుతున్నాము కదా అది ఎంతో భయంకర విషయం! జీవితమంటే అదే. నేను ఎల్లప్పుడూ అనుకుంటుంటాను, డబ్బై లేక ఎనభై సంవత్సరాలకు నేను చేరినచో అప్పుడు ప్రాకుతూ నడవవలసి ఉంటుంది కదా! కొంతమందికైతే ముప్పై లేక ముప్పై ఐదు సంవత్సరాలకే కీళ్ల వ్యాధులు వారిని ఇది వరకే తినివేసియున్నవి.

వారు వంగిపోయి నడుస్తున్నారు. అట్టివారు వారి యొక్క ఎనభైవ సంవత్సరమునకు చేరినప్పుడు, వారి మోకాళ్లు చేతుల మీదే బంగురవలసి ఉంటుంది! కావున నేను మీకు చెప్పుచున్నదేమనగా, మనకు గురుతు అవసరమైయున్నది. నేను ఈ భూమి మీద ఎక్కువ కాలము కోరుకోవటం లేదండి ; మనకు గురుతు యొక్క కుమ్మరింపు అవసరం! మనకు మార్పు చెందే ఆ శరీరము అవసరం అయితే దానిని మనము పొందుకొనబోవుచున్నాము! ఓ, నా దేవా!

# శక్తి - ఉజ్జీవము - స్వరము - పెండ్లికుమారుడు - ఉరుములు వధువును సమకూర్చును

“కదిలింపచేయు శక్తి మరలా రావలసిన ఆవశ్యకత తప్పక ఉన్నది” మరియు ఈ యొక్క కదిలింపచేయు

శక్తి వచ్చినపుడు, ఆమె ఒక ఉజ్జీవమును ప్రారంభించును. ఆ ఉజ్జీవము యొక్క అవసరత ఏమిటి? ఆ ఉజ్జీవము యొక్క అవసరత ఏమిటనగా ఒకే ప్రభువు క్రిందకు ఒకే విశ్వాసము క్రిందకు మరియు ఒకే బాప్తిస్మము క్రిందకు వధువును సమకూర్చుట.

ఈ వర్తమానమును అనుసరించుచున్న ప్రపంచ వ్యాప్తముగానున్న ప్రజలంతా తాము వధువు అని ప్రకటించుకొనుచున్నారు అయితే ఈ భూ ఉపరితలము మీద పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనే ఒకటి రాబోవుచున్నది మరియు అది ఎన్నికచేయబడిన వధువునంతటినీ బయటకు లాగి ఒక్కటిగా సమకూర్చును అప్పడు వారు ఈ వాగ్దానమును గూర్చి వింటూ చెప్పచున్నదేమనగా అది ఇదివరకే వచ్చినదని, అయితే E.O.D.H పుస్తకములు చెప్పచున్నదేమనగా అది బయటకు వెళ్లినప్పడు తమ పెండ్లికుమారుని యొక్క స్వరముగా ఉండబోతుంది.

## <u>వధువు యొక్క ఉజ్జీవము ప్రారంభమైనప్పడు- వధువును పట్టుకొనుటకు వర్తమానము బయటకు వెళ్తుంది</u>

* **ప్రవక్త మాట:** 8-5, ఆ యొక్క ఆత్మ సంబంధమైన వధువు, ఆమె ఉజ్జీవమును కలిగి ఉండునపుడు, ఆమె మరలా వెనుకకు వెళ్లి దేవుని వాక్యము తనకు తానుగా వరుసలోనికి వస్తుంది.. అట్టి సమయములో ఒక వర్తమానము ఊడ్చుకుంటూ వెళ్లి వధువును, ఆ స్త్రీని ఎన్నిక చేయబడిన వారిని పట్టుకుంటుంది (అదృశ్యమైన క్రీస్తు వధువు యొక్క ఐక్యత 65-1125).

## <u>స్వరము - వధువును కలసికట్టుగా సమకూరుస్తుంది</u>

* **ప్రవక్త మాట:** 152, ఆ రెండవదేమనగా పునరుత్థానము యొక్క స్వరము. అటువంటిదే... యోహాను 11: 38&44 లో సమాధిలోనుండి లాజరును పిలిచిన అదే స్వరము. పెండ్లికుమార్తెను సమకూరుస్తూ మరియు మృతులను పునరుత్థానము చేస్తుంది (చూచారా?), దానితో కలిసి పట్టబడుటకు. (ఎత్తబాటు 65-1204).

వారు పెండ్లికుమారుని యొక్క స్వరముతో కదిలెదరు, ఆ ప్రత్యక్షత మరియు పెండ్లికుమారుని స్వరమే ఏడు ఉరుములుగా ఉంటుంది. అది బయటకు వెళ్లి మరియు పెండ్లికుమారుని యొక్క స్వరముగా ఉంటుంది. మరియు ప్రతీ గుంపునుండి కూడా ఎన్నికచేయబడిన సభ్యులను అది ప్రోగుచేస్తుంది.

భారతదేశములోనూ, ఆఫ్రికాలోనూ, కరేబియన్ అంతటా మరియు ప్రపంచ వ్యాప్తముగా, అయితే వారు ప్రపంచములో ఏ స్థలములో ఉన్నప్పటికి కూడా ఎత్తబాటు కొరకు వారంతా కలసికట్టుగా ప్రోగవుతారు. ఏక హృదయముతో, ఏకాంగీకారముతో, ఏక విశ్వాసముతో వారంతా ఐక్యముగా కలసికట్టుగా ఒకే విషయాన్ని నమ్ముతారు.

అది జరుగుట ప్రారంభమైనప్పడు ఉజ్జీవము కూడా ప్రారంభమవుతుంది మరియు అప్పడు కదిలించే (పైకెత్తే) శక్తి వస్తుంది. ఇటువంటి చలింపజేసే శక్తి వచ్చునపుడు, పునరుత్థానము జరగబోయే సంభవము కూడా వస్తుంది.

1వ కొరింథీ 15:51-52 "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించముగాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగును; అప్పడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము".

# శరీర మార్పు కొరకు దేవత్వము యొక్క సర్వసంపూర్ణత - పునరుత్థానము మరియు ఎత్తబాటు

ఇప్పడు ఒక విషయమును మీకు నిరూపించనివ్వండి అదేమనగా ఎత్తబాటుకు ముందుగానే పునరుత్థానము జరుగుతుంది. ఎత్తబాటులోనికి వెళ్లేవారు ఎవరంటే, యేసు దినముల నుండి మృతిపొందిన పరిశుద్ధులు మరియు ప్రస్తుతము జీవిస్తున్న పరిశుద్ధులు. ఎందుచేతననగా, ఒకవేళ జీవిస్తున్న పరిశుద్ధులమైన మనము ఎత్తబాటులోనికి ముందుగా వెళ్లిపోయినచో, దాని అర్థమేమనగా, వారికొరకు ఇంకొక ఎత్తబాటు అనగా మొత్తం రెండు ఎత్తబాటులు ఉంటాయని అర్థం అయితే రెండు ఎత్తబాటులు లేవుకదా. అప్పడు ఒక్క ఎత్తబాటే ఉంటుంది.

మొట్టమొదటి విషయమేమనగా, మనమంతా ఈ పరిచర్యలో భూమి మీద ఉంటుండగానే, యేసు పరిహారమిచ్చి, కొనిన ఆ శరీరము అనగా సమాధిలో నిద్రిస్తున్న పరిశుద్ధులను ఏదోఒకటి బయటకు పిలుచును.

వారు మనకు కనిపిస్తారు మరియు మనము వారిని చూచెదము. వారు మనకు కనిపించి, మనకు తెలియజేసుకుంటారు. మనము మన యొక్క హింసాకాలములో వారు మనకు త్రోవచూపుతారు. మనము ఇటువంటి గొప్ప పునరుత్థానమును గూర్చి చూస్తూ ముందుకు వెళ్తూ ఉండగా, మనము మన యొక్క విశ్వాసమును, నిర్మించుకుంటూ ఉంటున్నాము. విశ్వాసము పైకి వెళ్లుచున్నది. ఓ, మై!

ఆ పరిచర్య ఇప్పటికే చాలా దగ్గరపడుచున్నది; ఎన్నికలో ఉన్న ఆ చివరి వ్యక్తి దేవుని యొక్క శక్తి ద్వారా రాబోవుచున్నాడు. పిమ్మట, జరగబోవుచున్న తరువాత విషయమేమనగా ఏడు మహిమ తరంగాలు మన పైకి రాబోవుచున్నవి అప్పుడు మనము మార్పుచెందెదము. ప్రియులారా, మనము ఈ స్థలములో ఉంటుండగానే ఆ మార్పు వచ్చేటట్లుగా ఆశిద్దాం. మనలో ప్రతీ ఒక్కరము మరలా యవ్వలస్థులుగా మారెదము. అది ఒక అద్భుతమైన విషయము కాదా? ఓ యవ్వనస్థులారా మీరు కూడా మారెదరు. అవును, మారెదరు! మీలో ఎవరికైనా జుత్తు ఊడిపోవుచున్నచో మీ తలనిండుగా మీకు మరలా జుత్తు వచ్చేస్తుంది.

***యేసు చెప్పెను, < ...మీ తల వెండ్రుకలన్నియూ లెక్కింపబడియున్నవి గనుక మీరు భయపడకుడి > మత్తయి 10:30.***

మొదటి పునరుత్థానము తరువాత శరీర మార్పు. గమనించండి, జీవిస్తున్న పరిశుద్ధులకు ఈ శరీర మార్పు ఎత్తబాటుకు ముందే రావలసియున్నది. అనగా పునరుత్థానము జరుగుటకు ముందుగానే, పునరుత్థానమును భూమి మీదకు తెచ్చుటకు ఆ శక్తి మనకు అవసరం.

మనము బుద్ధిహీన ప్రజలము కాదు; మనము అజ్ఞానులము కాదు.. అలాగే ఈ నా వర్తమాన టేపును వినుచున్న బయటవారలారా మీరు కూడా ఈ విషయములో అజ్ఞానులుగా ఉండవద్దు ఎందుకనగా ఉజ్జీవము రావలెననగా మొట్టమొదటగా శక్తి కావలెను. అలాగే పునరుత్థానము జరగాలంటే శక్తి కావలెను. మరియు మన శరీర మార్పు కొరకు శక్తి కావలెను. ఎందుకనగా ప్రస్తుతము మనము కలిగిఉన్న శక్తితో ఇవన్నియూ సాధ్యం కాదు.

ఇందుచేతనే బుద్ధిలేని కన్యకలు మోసపోయారు. ఎందుచేతననగా వారు ఇట్టి రకమైన సత్య సిద్ధాంతమును నమ్మలేదు. వారు తలంచినదేమనగా, వారు దేనినైతే కలిగియున్నారో దానితోనే వారు ఎత్తబాటులోనికి వెళ్లిపోతాము అని. అయితే ఇప్పుడు నేను ఇచ్చట గట్టిగా చూపించుచున్నదేమనగా రోమా 8:10-11, దీనితో నేను సర్వ ప్రపంచముతో ఈనాడు వాదిస్తున్నాను.

***రోమా 8:10-11 < క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలో నుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును. >***

స్నేహితులారా, ఇట్టి పునరుత్థానము వచ్చుటకు మరియు ఎత్తబాటు కొరకు జీవిస్తున్న మీకు కదిలించే శక్తి మరియు శరీర మార్పు కొరకు మనకు కావలసినదేమనగా యేసులో నివసించిన అదే ఆత్మ మనలో కూడా నివసించవలసియున్నది. నేను చెప్పుచున్న దీనిని గూర్చి మీరు ఒకసారి ఆలోచించండి.

ఇప్పుడు ఇది మీకు ఏ విధమైన అవగాహనను ఇచ్చుచున్నదో నన్ను చూడనివ్వండి. యేసులో ఎట్టిరకమైన ఆత్మ నివసించినది? యేసులో నివసించిన ఆత్మ ఏదనగా దేవునిలో ఉన్న సర్వ సంపూర్ణత శరీరముగా అనగా కొలపరిమితి లేకుండా జీవించెను. దేవుడు ఆయనకు కొలతలేకుండా ఆత్మను అనుగ్రహించెను మరియు దేవత్వము యొక్క సర్వసంపూర్ణత శరీరములో నివసించటం అంటే ఇదియే.

మనము ఎదురుచూస్తున్నటువంటి వాగ్దానము మరియు మనము ఎదురుచూస్తున్నటువంటి ఆ యొక్క కదిలించే శక్తి యేసుక్రీస్తులో ఒక్కటిగా దేవత్వము యొక్క సర్వసంపూర్ణతగా నివసించినవి. సహో॥ పౌలుగారు చెప్పుచున్నదేమనగా అదే ఆత్మ--దేవత్వము యొక్క సర్వసంపూర్ణత, దేవునిలోనున్న సర్వశక్తి అంతయు క్రీస్తులో

నివసించినది--అదే విధముగా మరలా క్రీస్తు సంఘములోనికి వచ్చి, యేసు కొరకు అవే విషయములు చేయును. గమనించండి, మూడు దినములు మరణించి ఉన్న యేసును లేపుటకు ఏది కారణమయ్యింది? మంచిది, ఇచ్చట ఒక మర్మమున్నది. పౌలుగారు దానిని విప్పుచున్నారు, అదేమనగా యేసును మృతులలోనుండి లేపినది ఏదనగా ఆయనలో ఇదివరకే నివసించిన ఆత్మయే.

యేసులో జీవించిన ఆ ఆత్మ ఇంత అంత అని కొలత లేకుండా జీవించెను. దేవత్వము యొక్క సర్వ సంపూర్ణత యేసులో నివసించెను. నీకునూ అట్టి విధమైన పునరుత్థానము కావలసినచో, యేసులో నివసించిన అదే ఆత్మను మీరు తీసుకొని (పొందుకొని) అప్పడు దానిని ప్రతీ వ్యక్తిలోనూ లేక సంఘములోను పెట్టినచో అప్పడు ఆ శక్తి మృతతుల్యమైన మన శరీరములను కూడా లేపుతుంది. ఈ లేఖనము మీద మేము సర్వ ప్రపంచమును సవాలు చేస్తున్నాము.

ప్రియులారా, ప్రస్తుతము అట్టి రకమైన అనగా దేవత్వము యొక్క సర్వ సంపూర్ణత కలిగిన సంఘము ఎక్కడైనా ఉంటే నాకు చూపించండి ఒకవేళ వ్యక్తిగతముగా నీవెవరివైనా కొన్ని సంవత్సరాలుగా అట్టి దేవత్వము యొక్క సర్వ సంపూర్ణతను కలిగి ఉన్నచో, నీవు భూమి మీద ఇంత కాలము ఏమిచేయుచున్నావు మరియు ప్రభువు యొక్క ఆత్మ నిన్ను ఇంకా ఎందుకు పైకి లేవనెత్తలేదు? దేవుని ప్రవక్త చెప్పినదేమనగా;

## స్వస్థత కొరకు చాలినంత విశ్వాసము లేదు - ఎత్తబాటు ఎలా వస్తుంది

✶ **ప్రవక్త మాట:** మరియు దేవుడు ఆ విషయమును బయటకు బలముగా చేసినవెంబటే, అప్పడు సంఘము సమకూర్చబడుతుంది, ఎత్తబాటు వస్తుంది, అయితే మనము ఇప్పడు ఇంకా దైవిక స్వస్థత కొరకు చాలినంతగా విశ్వాసము కలిగిలేము మరి అప్పడు ఎత్తబాటు ఎలా... (దెయ్యపు శాస్త్రము, 2వ భాగము 53-0609).

✶ **ప్రవక్త మాట:** 128-2, నేను నమ్ముచున్నదేమనగా, ఆ ఏడు ఉరుములు ఈ చివరి దినాలలో, ఎత్తబడే విశ్వాసము కొరకు, వధువును ఐక్యము చేయుటకు బయలుపరచబడతాయి; ఎందుచేతననగా ఇప్పడు మనము దేనినైతే కలిగియున్నామో, దానిని మనము సాధించలేము.... దైవిక స్వస్థత కొరకు మనకు చాలినంత విశ్వాసము కూడా లేదు. ఒక్క క్షణములో మార్పు చెందుటకు మరియు ఈ భూమి మీద నుండి ఊడ్చుకొని పైకెత్తబడుటకు చాలినంత విశ్వాసము మనకు ఇంకా కావలసియున్నది. ( మొదటి ముద్ర 63-0318).

ప్రియులారా, " దేవుని ప్రవక్త ఆ మాటలలో మరో విధముగా చెప్పినదేమనగా, మీరు కదిలించే శక్తిని పొందుకోకున్నా, అద్భుతములు మరియు సూచనలు మీ మధ్య జరగకన్నా ఎత్తబాటును గూర్చి మాట్లాడవద్దు అని," కావున ఎత్తబాటు జరగుటకు ముందుగా వధువు యొక్క ఉజ్జీవము ప్రారంభమగుట మరియు వెనుకటి ఆదిలోనున్న సంఘము వలె సూచనలు, అద్భుతాలు మరియు ఆశ్చర్య కార్యములు చేస్తూ మరియొక అపొస్తలుల కార్యలుల గ్రంథమును వ్రాయుట మీరు చూడగలరు.

## యేసును మరలా ఆహ్వానించుటకు పెంతుకోస్తు యొక్క శక్తి వద్దకు మరలా మనము వెళ్లబోవుచున్నాము

✶ **ప్రవక్త మాట:** 108-4, చివరి కాలములో ఒక గుంపు లేవబోవుచున్నది, చివరి దినము యొక్క ఒక నిజ వధువు మరియు ఆమె ఆత్మ యొక్క మాట వినును. ఆ యొక్క సంపూర్ణ అంధకార దినములో, స్వచ్ఛమైన వాక్యము ద్వారా మరలా ఒక వెలుగు వచ్చును పిమ్మట యేసుక్రీస్తును మరలా స్వాగతించుటకు మనము పెంతుకోస్తు యొక్క శక్తి వద్దకు వెళ్లబోవుచున్నాము. (ఎఫెసు సంఘకాలము - CAB - 3వ అధ్యా॥ ).

## ఎత్తబాటుకు ముందుగా ఆత్మ యొక్క శక్తివంతమైన బల ప్రదర్శన

✶ **ప్రవక్త మాట:** 361-1, "కొద్దికాలము తరువాత మరియు ఆత్మ యొక్క వాస్తవమైన బల ప్రదర్శన తరువాత ఈ యొక్క చిన్న హింసించబడిన, వేటాడబడిన గుంపు యేసుతో ఉండుటకు వెళ్లిపోతుంది". (లవొదికయ సంఘకాలము - CAB - 9వ అధ్యా॥ ).

నేను ప్రత్యేకముగా చెప్పుచున్నదానిని మీరు పట్టుకొనండి: అదేమనగా, మనము ఎదురుచూస్తున్నటువంటి ఈ శక్తి ఏదనగా, యేసును మృతులలోనుండి ఏదైతే ఆత్మ లేపినదో ఆ ఆత్మ శక్తి కొరకు. యేసును మృతులలో నుండి లేపిన అదే శక్తి మాత్రమే సమాధులలో నిద్రిస్తున్న దేవుని పరిశుద్ధులను మరలా లేపగలదు. మరియు మృతతుల్యమైన మీ శరీరములను కూడా అదే లేపుతుంది. అట్టిరకమైన దేవత్వము యొక్క సంపూర్ణత శక్తి కలిగిన సంఘము ప్రస్తుతము ఈ భూ ప్రపంచములో ఎక్కడనూ లేదు. యేసును మృతులలోనుండి లేపిన ఆ శక్తి ప్రస్తుతము నేడు నా సంఘములో కూడా లేదు. అది మనకు వాగ్దానము చేయబడిన శక్తి మరియు అది భవిష్యత్తులో రాబోవుచున్నది. మన ప్రభువైన యేసులో సర్వ శరీరముగా నివసించిన దేవత్వము యొక్క ఆ సంపూర్ణత అతి త్వరలో పరలోకము నుండి ఒక బలమైన ధ్వని, శబ్దమువంటి గాలితో మరలా రాబోవుచున్నది.

### <u>పరలోకము నుండి శబ్దము - బాప్తిస్మము - ఎత్తబడే కృప</u>

★ **ప్రవక్త మాట:** 15-1, ఆ యొక్క వధువు బయటకు పిలువబడినప్పుడు మరియు ఎన్నికచేయబడినవారు అనగా ఆ జీవ గ్రంథములో ఉన్నవారు సిద్ధపడి ఉన్నప్పుడు, ఆకాశము నుండి ఒక ధ్వని రాబోవుచున్నది మరియు అది వధువులోనికి పరిశుద్ధాత్మ బాప్తిస్మము తీసుకువస్తుంది. అప్పుడు ఆమె భూమి మీద నుండి వెళ్లేటటువంటి ఎత్తబడే కృపలోనికి వెళ్తుంది. దేవుడు దీనిని వాగ్దానము చేశాడు. (మూడు రకముల విశ్వాసులు 63-1124 సా॥ ).

## శక్తిలేనిచో - ఎత్తబాటు లేదు - శరీరము మార్పు, పునరుత్థానము లేదు

కావున ప్రియులారా, ఇక్కడ మనము ఒక గుడ్డి మూఢభక్తిని బోధించుటలేదు. మేము మీకు చూపించుటకు ప్రయత్నించుచున్న విషయమేదనగా: సంఘమునకు శక్తి లేనిచో - పునరుత్థానము లేదు; సంఘమునకు శక్తి లేనిచో - శరీరములు మార్పు చెందలేవు; సంఘమునకు శక్తి లేనిచో - ఎత్తబాటు లేదు అని. దేవుని యొక్క సంఘమునకు కడవరి ఎత్తబడే శక్తి కొరకు కదిలింపచేయు శక్తి మరలా అవసరమని విషయమును ఇక్కడ మనము లంగరు వేయుచున్నాము. పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు మనకు లేనిచో, చనిపోయిన వారంతా సమాధులలోనే ఉండిపోతారు మరియు ఎత్తబాటులోనికి వెళ్లుటకు నీవు లేపబడలేవు మరియు ఆ శక్తిని చూచేవరకు మీరు ఎత్తబాటులోనికి వెళ్లలేరు. మేము ఈ విషయమును గూర్చి సర్వ ప్రపంచముతోను ముప్పైఎనిమిది సంవత్సరములు అనగా 1967 నుండి 2005 వరకు రాబోతున్న ఈ శక్తికొరకు పోరాటము చేశాము మరియు అది రాబోవుచున్నంత వరకు మా పోరాటమును మేము కొనసాగిస్తాము.

ప్రజలు భావించుచున్నదేమనగా అట్టి శక్తిని వారు ఇప్పడే కలిగియున్నామని కావున ఇప్పడు వారు ఏ దినములలోనైనా ఎత్తబాటులోనికి వెళ్లిపోవుదమని. అయితే వారంతా దెయ్యము చేత మోసగించబడ్డారు. అయితే మనము సత్యమును బోధించుచున్నాము మరియు ప్రభువైన యేసులో కొలతలేకుండా (అపరిమితమైన) ఆ శక్తిని ఇప్పడు మేము కలిగిలేమని మాకు తెలుసు. మనము దానిని భవిష్యత్తులో కలిగి ఉండబోవుచున్నామని నిరూపిస్తున్నాము. అయితే దానిని మనము పొందుకున్నప్పడే అది ఉన్నదని తెలుసుకుంటాము. అవును, ఎత్తబాటులోనికి మనలను తీసుకువెళ్లేముందుగా అది మనకు ఏదో ఒకటి చేయబోవుచున్నది. అవునండి! యేసులో ఉన్న అదే శక్తి మాత్రమే మనలను కూడా ఎత్తబాటులోనికి తీసుకొని వెళ్లగలదు, మనము అదే రకమైన శక్తిని కలిగి ఉన్నచో దాని అర్థం దేవత్వము యొక్క సంపూర్ణతను మన శరీరమంతటిలో ఇప్పడే కలిగిఉన్నట్లు అని అర్థం. ఎందుకనగా పరిశుద్ధ గ్రంథము చెప్పచున్నదేమనగా మన ప్రభువైన యేసులో దేవత్వము యొక్క సర్వ సంపూర్ణతే శరీరముగా నివసించెను. ఆ శక్తి ద్వారా మాత్రమే ఆయన చనిపోయిన పిమ్మట మరలా లేచాడు. ఆయనను మరణమునుండి లేపినది ఆయనలోనున్న శక్తియేనా? పరిశుద్ధ గ్రంథము చెప్పచున్నదేమనగా అదే శక్తి మనలోనికి వచ్చి మనలో నివసించనిచో అప్పడు అది అదే పనిని మరలా చేయును. ఆ శక్తి ఆయనను మరణము నుండి లేపినదా? అది ఆయనను మరణము నుండి లేపిన పిమ్మట, ఆయనను ఎత్తబాటులోనికి తీసుకువెళ్లినదా? మంచిది ఇప్పడు, అదియే ఎత్తబాటు యొక్క రహస్యమైయున్నది! ఓ, దేవునికి మహిమ! <u>ఎత్తబాటు యొక్క రహస్యమేమనగా దేవత్వము యొక్క సర్వసంపూర్ణత శరీరముగా సమస్త వధువులోనికి దిగిరావటం.</u>

ఏడు ఉరుములు ఎత్తబడే విశ్వాసమును తీసుకువచ్చును అని సహో॥ బ్రాన్‌హాం గారి వర్తమానములో నేను,చదివితిని గదా సహో॥ బ్రాన్ అని నీవు అనవచ్చు. అవును అది సత్యము, అయితే అదే ప్రవక్త ఇంకా చెప్పినదేమనగా ఏడు ఉరుములు మరలా తలరాయిని (శక్తిని) తీసుకువచ్చును అని.

## ఉరుములు యొక్క మర్మము తలరాయిని మరలా తీసుకువచ్చును

* **ప్రవక్త మాట: 48-5,** తలరాయిని మరలా వెనుకకు తీసుకొని వచ్చే ఆ ఉరుములు యొక్క మర్మము అదియేనా? (అయ్యా అంతమునకు సూచన ఇదేనా? 62-1230సా॥ ).

* **ప్రవక్త మాట: 45-1,...** ఏడు ఉరుములు ద్వారా ఆ యొక్క పిరమిడ్ గోపురం మూత పెట్టబడినది. (అయ్యా అంతమునకు సూచన ఇదేనా? 62-1230 సా॥).

## ఏడు ఉరుములు ఎత్తబడే కృపకొరకు విశ్వాసమునిచ్చును

* **ప్రవక్త మాట: 142-1(166)...** ప్రకటన 10వ అధ్యాయములోనున్న ఈ ఏడు ఉరుములు... అది ఏమిటో ఇంకా మనకు తెలియదు.. ఆ సంఘము బయటకు కదిలి వెళ్లుటకు, ఎత్తబడే కృపకొరకు అది విశ్వాసమునిచ్చును (మొదటి ముద్ర 63-0318).

## ఏడు ఉరుములు - ఎత్తబడే విశ్వాసము - తలరాయి

ఏడు ఉరుములు ఎత్తబడే విశ్వాసమును ఎలా తీసుకువస్తాయి? ఏడు ఉరుములు ఎత్తబడే విశ్వాసమును తీసుకువస్తాయి ఎందుచేతననగా వాటికి పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో సంబంధం (connection) ఉన్నది. దేవుని యొక్క సంఘము మీదకు పరిశుద్ధాత్మ వచ్చునప్పడు అదియే యేసును మరణము నుండి లేపిన శక్తి మనకు వాగ్దానము చేయబడిన అదే శక్తి చావునకు లోనైన మన శరీరములను కూడా లేపుతుంది కావున వధువును మార్చునది రెండు విషయములు కాదు. ఏడు ఉరుములు మరలా తలరాయిని తీసుకువచ్చును. అవును, అవి సంబంధం కలిగి ఉన్నవి. ఏడు ఉరుములు, ఏడవ ముద్ర ప్రభువు ఆకాశములో కనిపించుటకు కొంత ముందుగానే బహిరంగముగా విప్పబడుతుంది.

ఆది సంఘము ఎత్తబాటులోనికి వెళ్లకన్నా ఆగిపోయినది మరియు ఆది సంఘములో నిద్రించిన పరిశుద్ధులు కూడా పునరుత్థానము కాలేకపోయిరి. పెంతుకోస్తు దినమున వారిమీదకి గొప్ప శక్తి దిగివచ్చినది మరియు అక్కడ గొప్ప ఉజ్జీవము కూడా ప్రారంభమైనది అయితే అచ్చట జరిగినదేమనగా ఉజ్జీవము కొరకు మాత్రమే శక్తి వచ్చినది. అచ్చట పెంతుకోస్తు దినమున కుమ్మరింపు వచ్చినపుడు మాత్రమే వారు ఉజ్జీవమును కలిగి ఉన్నారు. అయితే సంఘమంతయూ ఏకాంగీకారముతో, ఐక్యముతో ఆ రహదారి మీదకు నడిచివెళ్లారు. అప్పడు సూచనలు, అద్భుతములు మరియు ఆశ్చర్యకార్యములు జరిగినవి. అది ఆ సంఘము యొక్క స్వర్ణయుగమైయున్నది. అదియే ఆది అపొస్తలుల సంఘము. వారు పునరుత్థానములోనికి మరియు ఎత్తబాటులోనికి వెళ్లక ఆగిపోవల్సి వచ్చినది.

వారిని ఏది ఆపుచేసినది? ఆ ఆది సంఘము పునరుత్థానముకాకున్నా మరియు ఎత్తబాటులోనికి వెళ్లకన్నా ఆపు చేసినది రోమ్‌లోగల నైసియా అనే ఆలోచనా సభ. సహో॥ పౌలు గారు అన్యజనులకు తీసుకువస్తున్న వర్తమానమును వారు సంకరం (Hybrid) చేశారు. వారు సువార్తను సంకరం చేశారు కావున అది, అప్పడు వారు పునరుత్థానమవ్వకన్నా మరియు ఎత్తబాటులోనికి వెళ్లకన్నా సంఘము ఆగిపోయినది.

## సంఘము ఒక వేళ వాక్యముతో నిలిచిఉన్నచో - ఎత్తబాటు అప్పడే జరిగిపోయిఉండేది

* **ప్రవక్త మాట: E-39,** దేనినీ మీరు చేర్చవద్దు, దాని నుండి దేనినీ తీసివేయవద్దు. అది ఎలాగుందో అలాగే ఉండనివ్వండి. మీ స్వంత ఊహలు ఊహించవద్దు. వాక్యముతో కేవలం విశ్వాసము కలిగి ఉండండి. ఆ యొక్క పెంతుకోస్తు సంఘము, దానితోనే నిలిచి ఉన్నచో ఎత్తబాటు అప్పడే వచ్చి ఉండేది. (ఊహించుకొనుట 62-0408).

నేను ఇప్పడు దానిని గూర్చి సంతోషిస్తున్నాను. మరియు మనలో ప్రతీ ఒక్కరము కూడా దానిని గూర్చి సంతోషించవలెను లేనిచో మనము చేర్చబడము. ఎందుకనగా ప్రభువు తన ప్రణాళికను తాను కలిగియున్నాడు;

ఆయన తన కార్యక్రమాన్ని కలిగియున్నాడు. ఆయన చెప్పెను, " నా తండ్రి చేత అనుగ్రహింపబడిన వారందరు నా వద్దకు వత్తురు," నా చేతిలోనుండి ఎవడునూ వారిని దొంగిలించలేడు.

## ఆది అపొస్తులుల సంఘము పునరుత్థానము మరియు ఎత్తబాటును కోల్పోయినది

భూమి మీద ఆయన యొక్క గ్రంధములో చాలా పేర్లు ప్రదర్శింపబడలేదు కావున రోమ్‌లో గల నైసియా సభ వద్ద సంఘము పడిపోవుటకు ఆమెను అనుమతించెను, ఏదేను తోటలో హవ్వ పడిపోవుటకు ఆయన అనుమతించినట్లుగా. రోమ్‌లో నైసియా సభ వద్ద ఆ సంఘము పడిపోయినట్లుగా ఆయన అనుమతించుటలో గల ఉద్దేశ్యమేమనగా మనమందరమూ లోనికి రావలెనని అనగా ఇచ్చట ఇప్పడు 21 వ శతాబ్ధముతో ఉన్న మనము జన్మించి, సువార్తవిని, ఎత్తబాటుకు సిద్ధమై ప్రత్యక్షపరచబడుటకు. కావున ఆయన చాలా మంచి దేవుడైయున్నాడు.

ఆ ఆది సంఘము పునరుత్థానములోనికి మరియు ఎత్తబాటులోనికి వెళ్లకన్నా దేవుడు దానికి అనుమతించాడు. ఆ ఒక్క కారణము నిమిత్తము ఆ యొక్క సంఘము ఎత్తబడే కృపకొరకు చేరుకోలేదు లేనిచో ఆ యొక్క సంఘము ఎత్తబాటులోనికి వెళ్లి ఉండేది. ఆ ఆది అపొస్తలిక సంఘముతో ఎత్తబాటు జరిగిపోయినచో ఇప్పడు ఈ కాలములో మనము పుట్టి ఉండేవారము కాదుగదా. అప్పడు పరలోకమునకు వెళ్లినవారు. ప్రభువుతో, ప్రభువా మీ జీవ గ్రంధములో ముందుగానే నిర్ణయించబడిన వారు ఇచ్చటకు రాకున్నా ఎలా తప్పిపోయారు అని అడుగుతారు! కావున మరలా మనము అంతటినీ ప్రారంభించవలసియున్నాదా. లేదు! దేవుడు తన పనిని ఎన్నడూ ఆలాగు చేయడు. ఆమేన్! జగత్తుపునాది వేయబడినప్పటి నుండి ఎరిగినదేమనగా, అనేక మంది ఆయన యొక్క సువార్త విని భవిష్యత్తులో ఆయన వద్దకు వచ్చెదరని.

సహోదరులారా, ఇక్కడ ఒక విషయము మీరు గమనించండి ఆ ఆది సంఘము ఆగిపోయినది; మరియు వారు ఎలా ఆగిపోయారు? దేవుని వాక్యమును వంకరచేయుట ద్వారా. సమస్తమును దాని స్థానములో ఉన్నది మరియు ఎత్తబాటును మరియు పునరుత్థానమును దెయ్యము ఆపుచేసినది వారు వర్తమానమును వంకరచేశారు.

నేడు కూడా దెయ్యము యొక్క ఉపాయం అదే మలాకీ 4:5,6 ద్వారా మనము నేడు ఒక స్వచ్ఛమైన వర్తమానాన్ని పొందుకున్నాము అయితే ఇప్పడు కూడా దెయ్యము ఎత్తబాటును మరియు పునరుత్థానమును ఆపు చేయవలెనని కోరుచున్నాడు. కావున వాడు నేటి వర్తమానమును కూడా వంకర చేయుచున్నాడు; దానిలో భాగంగానే, వాడు "భవిష్యత్తులో ఎటువంటి శక్తి రాదు, మనము పెంతుకోస్తుకు తిరిగివెళ్లము, పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనేది ఇక లేదు, మనకు ఇది వరకే కడవరి వర్షము వచ్చియున్నది, మనకు ఇది వరకే కుమ్మరింపు వచ్చియున్నది, మనము ఎదురు చూడవలసిన ఒకే ఒక విషయము ఎత్తబాటు మాత్రమే అని వాడు సమస్త వర్తమాన ప్రపంచాన్ని మోసగిస్తున్నాడు, వాడు ప్రతీ ఒక్కరిని బుద్ధిలేని కన్యకలుగా చేయుటకు ప్రయత్నించుచున్నాడు (చేయగలిగినచో), ఇప్పడు వాడి యొక్క ఉపాయము మీరు చూచారా? ఏదేను తోటలో మరియు నైసియాలోనూ ప్రవేశపెట్టిన అవిశ్వాసమే!

ఆ ఉపాయము ఓడించుటకు ప్రభువు కలిగియున్న పునరుపాయం ఏమిటి? గమనించండి, ఆది సంఘము ఏడు ముద్రల ప్రత్యక్షతను కలిగిలేదు మరియు క్రీస్తు విరోధి మరియు అబద్ధపు అభిషక్తులను గూర్చి ప్రత్యక్షతను కలిగిలేదు గనుక వారు అక్కడ పడిపోయిరి. అయితే ఈ అంత్యకాలములో ఆయన యొక్క ప్రజలను దెయ్యము ఎత్తబాటులోనికి మరియు పునరుత్థానములోనికి వెళ్లకన్నా ఆపుచేస్తుందని ఆయన ముందుగానే ముద్రలను విప్పాడు.

ఆది సంఘమునకు మరియు మనకు గల తేడా ఏమనగా సాతాను యొక్క ఉపాయములను గ్రహించుటకు మనము ముద్రలు ప్రత్యక్షతను కలిగిఉన్నాము. నాలుగు గుర్రములను స్వారీ చేయువారు, పిమ్మట ఐదవ ముద్ర యూదులు; ఆరవ ముద్ర అవన్నియూ మనకు చెప్పచున్నదేమనగా ఎత్తబాటును, ఏడవ ముద్రను, ప్రభువు యొక్క రాకడను మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపును ఎంత మంది కోల్పోవుచున్నారో అని ఏమి జరుగుచున్నదో మీరు

చూస్తున్నారా? ఆది సంఘము నుండి నేటి మన సంఘమును రక్షించుచున్న ఒకే ఒక్క విషయమేమనగా ఏడు ముద్రలు విప్పబడుట అది ఒక అద్భుతము కాదా? ఒకవేళ గతములో అక్కడ వారికి ముద్రలు విప్పబడినచో సాతానుడు వారిని మోసగించి ఉండేవాడు కాదు. కావున ఆ ఉద్దేశ్యము కొరకే నేడు మనకు ముద్రలు విప్పబడినవి.

## ముద్రలు యొక్క ప్రత్యక్షతను పొందుకోలేని ప్రతీ ఒక్కరు, పరిశుద్ధాత్మ కుమ్మరింపును కోల్పోతారు

ఇందుచేతనే ముద్రలు యొక్క ఈ ప్రత్యక్షతను కోల్పోయిన ప్రతీ ఒక్కరు మోసపోతారు మరియు వారు పరిశుద్ధాత్మ కుమ్మరింపులోనికి ప్రవేశించజాలరు. నేడు భూమి మీదనున్న ఏ ఒక్క వ్యక్తి అయినా పరిశుద్ధాత్మ కుమ్మరింపు మరియు సంఘము కొరకు రాబోవుచున్న ఉజ్జీవమును తృణీకరించినచో అతడు ముద్రల యొక్క ప్రత్యక్షతను పొందుకొనలేదని అర్థము. ఒకవేళ అతడు ముద్రల యొక్క ప్రత్యక్షతను తాను కలిగి ఉన్నానని చెప్పకొనినచో మరి సంఘమునకు దేవుడు ఈ దినమున ఏమి వాగ్దానము చేశాడో ఆయన తెలుసుకుంటాడు మరియు రాబోవుచున్న దేవుని వాగ్దానమును తృణీకరించిన ప్రతీ ఒక్కడు క్రీస్తు విరోధి మరియు దెయ్యపు అవతారము అని అతడు తప్పక గుర్తెరుగుతాడు అలా మాట్లాడినందుకు నేను ఎవరికీ క్షమాపణ చెప్పబోను.

రాబోవుచున్న మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు, ఉజ్జీవము మరియు పలుకబడే శక్తి సంఘమునకు రాబోవుచున్నటువంటి శక్తిని గూర్చి నిరాకరించే ఏ వ్యక్తి అయినా సరే అతడు అవతారమెత్తిన దెయ్యము! అలాకానిచో, అవతారమెత్తిన దెయ్యము ద్వారా అతడు మోసగింపబడ్డాడు కావున అతడు మారుమనస్సు పొందవలెను! మనము ఆ విషయము మీదే నిలబడ్డాము.

నేడు సాతాను యొక్క అతి గొప్ప మోసమేమనగా, “పరిశుద్ధాత్మ కుమ్మరింపు లేదు, కదిలించే శక్తి రావటం లేదు, సమస్తమును ఇదివరకే గతించినది” మొదలగు విషయాలతో సమస్త వర్తమాన ప్రపంచమును మోసము చేయుచున్నాడు. మోసము ఎక్కడున్నాదో మీరు చూచారా? దెయ్యము ఎక్కడున్నదో మీరు చూచారా? దెయ్యము, అట్టి విధమైన వర్తమానములో గల భిన్నమైన బోధనలలో దాగియున్నది. అయితే ఇప్పడు ఇటువంటి అవతారములెత్తిన దెయ్యములను ఓడించుటకు E.O.D.H యుద్ధము చేయుచున్నది మరియు వర్తమానములో గల అబద్ధపు అభిషక్తులతో యుద్ధము చేయుచున్నది. కావున చదువరులంతా ప్రజల ముందు రాబోవుచున్న దేవుని యొక్క వాగ్దానమును అల్లాడించి ఈ భిన్నమైన బోధకులు అబద్ధములాడుచున్నారు అని ప్రజలకు తెలియజేయండి. వర్తమానములో గల ఈ బోధకులను భిన్నమైన, అసత్యమైన బోధకులుగా మీరు ఎలా గుర్తించగలరంటే వీరంతా రాబోవుచున్న దేవుని వాగ్దానమును తృణీకరిస్తారు గనుక. అట్టి విధముగా మీరు నేటి క్రీస్తు విరోధిని గుర్తించవలెను. ఎందుచేతననగా వారు రాబోవుచున్న దేవుని యొక్క వాగ్దానమైన పరిశుద్ధాత్మ కుమ్మరింపు (కడవరి వర్షం) ను తృణీకరించుచున్నారు గనుక.

### ఒక అవిశ్వాసి మాత్రమే దేవుని వాగ్దానమును వేరొక కాలానికి అన్వయిస్తాడు

✶ **ప్రవక్త మాట:** 507-172, ఇప్పడు, ఒక మనిషి దేవుని వాక్యముతో విభేదించి, “ఓ, అది వేరొక కాలానికి సంబంధించినది” అని చెప్పట మీరు చూచినప్పడు ఆ యొక్క వాగ్దానము ఎవరికి అయినప్పటికీ, అతడు రావలసియున్నాడు అయితే గుర్తించుకొనండి అతడు ఒక అవిశ్వాసి మరియు అతడు దేవుని సంబంధికాడు. (ప్రశ్నలు & జవాబులు 59-1223).

### నీలో వేరొక ఆత్మ ఉన్నచో, దేవుని వాగ్దానమును వేరొక కాలమునకు అన్వయిస్తావు

✶ **ప్రవక్త మాట: 136,** పరిశుద్ధ గ్రంథము ఈ విషయాలను మనకు వాగ్దానము చేయుచున్నది... దేవుని యొక్క ఆత్మ నీలో ఉన్నదని నీవు చెప్పచూ ఉన్నచో మరియు దేవుడు ఇక్కడ ఒక వాగ్దానమును చేయుచున్నప్పడు, దానిని పరిశుద్ధాత్మ వేరొక యుగమునకు ఎలా అన్వయిస్తుంది మనము ఆ మార్గములో దానిని నమ్ముటలేదు కదా? అయితే అట్టిది పరిశుద్ధాత్మ కాదు. (వెలుగు వైపు తిరుగుట 64-0125).

# పరిశుద్ధాత్మ కుమ్మరింపును తృణీకరించుట-అది దెయ్యమని గుర్తించుము

స్నేహితులారా, ఒక మనిషి " పరిశుద్ధాత్మ కుమ్మరింపు లేదు, ఉజ్జీవము లేదు, పలుకబడిన మాట శక్తి లేదు, వధువు కొరకు గుడారపు సభలేదు" అనే ఇట్టివాటిని బోధించినచో అప్పుడు అతడు అవతారమెత్తిన దెయ్యము. ఆ రీతిగా మనము దెయ్యమును గుర్తించాలి. ఈ యొక్క E.O.D.H పరిచర్య ప్రజల ముందు దేవుని యొక్క వాగ్దానము ఉన్నదని అల్లాడించుటకు బయటకు వెళ్లినది మరియు కదిలించే శక్తి యొక్క ఆవశ్యకత తప్పక ఉన్నదని చెప్పుచున్నది. E.O.D.H అదే దేవుని వాగ్దానమును తీసుకొని, ఈ భిన్నమైన బోధకులను గుర్తించియున్నది ఎందుకనగా భిన్న బోధకులు మరియు అబద్ధపు అభిషక్తులు దేవుని యొక్క వాగ్దానమును తృణీకరిస్తారు.

ఎత్తబాటులో వెళ్లుటకొరకు శక్తీ లేదు ఏమీ లేదు అని దేవుని వాగ్దానమును ప్రజలు తృణీకరించగలిగేటట్లుగా వారు చేసినచో, అదియే సాతాను యొక్క ఉపాయమై ఉన్నది సంఘమునకు రాబోవుచున్న శక్తిని నీవెప్పుడైతే తృణీకరించావో, అప్పుడే నీవు ఎత్తబాటు నుండి నిన్ను నీవు తెగదెంపులు చేసుకుంటున్నావని అర్థము.

మొట్టమొదటగా ఉజ్జీవము; రెండవదిగా పునరుత్థానము; మూడవదిగా శరీరము యొక్క మార్పు పిమ్మట మనలను రహస్యముగా పట్టుకొని పోయే ఎత్తబాటును గూర్చి మాట్లాడుకొనెదము. నేడు ప్రపంచ వ్యాప్తముగానున్న ఒక భిన్నమైన అబద్ధ బోధన గూర్చి మీరెన్నడైననూ విన్నారా? అనేకమంది గొప్ప గొప్ప బోధకులు ప్రకటించుచున్నదేమనగా ఎత్తబాటు ఇదివరకే 1963లోనే ప్రారంభమైనదని మరియు ఎత్తబాటు అనేది కొంతకాల వ్యవధిగుండా జరుగుతుంది కావున గతించిన సంవత్సరముల నుండి ఇంతవరకు అది జరుగుతూ, జరుగుతూ వస్తూ ఉన్నది. అయితే ప్రజలు దానిని గుర్తించుటలేదు అని వారు చెప్పుచున్నారు. వారు ఇంకా చెప్పుచున్నదేమనగా, " ఏడు ముద్రలు విప్పబడిన నుండి సమస్తమును గతించినది కావున ఎత్తబాటు అనేది నడుస్తూ ఉన్నది, అని. ప్రియులారా, ఇట్టి సిద్ధాంతము ఒక పిచ్చిది కాదా? **ఎత్తబాటు ప్రారంభమైపోయి, నిద్రించిన పరిశుద్ధులు పునరుత్థానము కాకుండా ఎలా ఉండగలరు?**

ఎత్తబాటు ప్రారంభమైపోయి, ఇంకా శరీరము మార్పు చెందకుండా ఎలా ఉంటుంది? ఎందుకనగా పట్టికలో ఉన్న చివరి అంశమేదనగా ఇవన్నీ జరిగిన పిమ్మట సంఘము పట్టుకొనిపోబడుట మాత్రమే ఉంటుంది. సంఘము పట్టుకొనిపోబడుట (ఎత్తబాటు) అనునది కేవలం మృతుల పునరుత్థానము మరియు సజీవుల శరీర మార్పు తరువాతనే జరుగుతుంది కావున ఇవి జరుగకుండా వీటికి ముందే ఎత్తబాటు ప్రారంభమైపోయినదని ఎవరైనా చెప్పినచో అది కేవలం పిచ్చితనమే అవుతుంది. పునరుత్థానానికి ముందు మరియు సజీవుల శరీర మార్పునకు ముందు ఎత్తబాటు సంభవించుట జరుగనే జరుగదు. కావున వారు మనతో అబద్ధమాడుచున్నారు.

మన ప్రభువైన యేసులో సర్వసంపూర్ణముగా జీవించిన దైవత్వము ఈ అంత్యకాలములో వధువైన మనలోనికి రాబోవుచున్నదని వాగ్దానము చేయబడినది. ఆ యొక్క శరీర మార్పు, ఆ యొక్క శక్తి ద్వారా మాత్రమే రావలసియున్నది దానిని నేను ఇచ్చట గల రోమా 8:10-11 తో ముడిపెట్టియున్నాను. యేసులో ఉన్నటువంటి శక్తి దైవత్వము యొక్క సర్వసంపూర్ణతగా ఉన్నది. కావున దైవత్వము యొక్క సర్వసంపూర్ణత మనకు కూడా వాగ్దానము చేయబడినది. యెహెజ్కేలు 47:1-5లో ఆత్మ యొక్క నాలుగు విధాలైన కొలతలు పేర్కొనబడినవి.

# ఆత్మ యొక్క నాలుగు కొలతలు (మూరలు)

*యెహెజ్కేలు **47:1-5** < అతడు మందిరపు గుమ్మమునకు నన్ను తోడుకొని వచ్చెను; మందిరము తూర్పు ముఖముగా ఉండెను, నేను చూడగా మందిరపు గడప క్రిందనుండి నీళ్లు ఉబికి తూర్పుగా పారుచుండెను. ఆ నీళ్లు బలిపీఠమునకు దక్షిణముగా మందిరపు కుడి ప్రక్కను క్రిందనుండి పారుచుండెను. పిమ్మట ఆయన ఉత్తరపు గుమ్మపు మార్గముగా నన్ను నడిపించి చుట్టు త్రిప్పి తూర్పునకు పోవుదారిని బయటి గుమ్మమునకు తోడుకొని వచ్చెను. నేను చూడగా అచ్చట గుమ్మపు కుడిప్రక్కను నీళ్లు ఉబికి పారుచుండెను. ఆ మనుష్యుడు కొలనూలు చేత పట్టుకొని తూర్పు*

*మార్గమున బయలు వెళ్లి వెయ్యి మూరలు కొలిచి ఆ నీళ్లగుండ నన్ను నడిపించగా నీళ్లు చీలమండలం లోతుండెను. ఆయన మరి వెయ్యి మూరలు కొలిచి నీళ్ల గుండ నన్ను నడిపించగా నీళ్లు మోకాళ్ల లోతుండెను, ఇంక ఆయన వెయ్యి మూరలు కొలిచి నీళ్లగుండ నన్ను నడిపించగా నీళ్లు మొల లోతుండెను. ఆయన ఇంకను వెయ్యి మూరలు కొలువగా నీళ్లు మిక్కిలి లోతై నేను దాటలేనంత నది కనబడెను, దాట వీలులేకుండ ఈదవలసినంత నీరుగల నదియాయెను.* >

## ఈదుటకు నదులు - పెంతుకోస్తు యొక్క పునరుద్ధరణ

⋆ **ప్రవక్త మాట:** 259-3, ...పెంతుకోస్తు యుగముగా తనను తాను పిలుచుకొనేది... ఆ యొక్క జీవమును మోసుకొని పోవుటకు నిర్ణయించబడినది అనగా ఆ నిజ పునరుద్ధరణ యుగములోనికి మోసుకొనిపోవుటకు మరియు యెహెజ్కేలు 47:2-5 ద్వారా చెప్పబడిన గోధుమ వధువు పలుకబడిన శక్తి ద్వారా ప్రత్యక్షపరచబడుట... ఎందుకనగా జలములు పైకి లేచియున్నది, ఈదుటకు జలములు... (సార్దీసు సంఘకాలము - CAB - ఏడవ అధ్యాయము).

మొట్టమొదటి కొలత (మూర) పాదముల వరకు. రెండవ కొలత మోకాళ్ల వరకు. మూడవ కొలత తొడల వరకు మరియు నాలుగవ కొలత ఈదగలిగినంతగా నీరు. కావున ఆ నీటి యొక్క మొదటి కొలత పాదముల వరకు వచ్చిన లూథర్ వర్తమానము; రెండవది వెస్లీ వర్తమానము (మోకాళ్ల వరకు) మరియు మూడవది పెంతుకోస్తుగా పిలువబడే పెంతుకోస్తు వర్తమానము (తొడలు) అనగా ఇది 1906లో వచ్చిన పెంతుకోస్తు ఉజ్జీవము. వారు గొప్ప ఆత్మ యొక్క కుమ్మరింపును ఆ దినాలలో పొందుకున్నారు అయితే అదియే మరలా వచ్చిన పెంతుకోస్తు అని వారు భావించారు కానీ అది కాదు. **అయితే మనము దానిలో ఈదగలిగినంతగా అన్ని మూరల లోతు గలిగిన కుమ్మరింపు ఇంకా రాలేదు.** మొదటి మూడు కొలతలు (మూరలు) గల ఆత్మ కుమ్మరింపు లూథర్‌తోనూ, వెస్లీతోనూ మరియు చరిత్రలో పెంతుకోస్తుగా పిలువబడే 1906లోనూ వచ్చినది అయితే ఆ యొక్క నాలుగవ పరిమాణం (మూర) మాత్రము కొద్ది నీరు గాక నదీ జలాలుగా రావలసియున్నది. ఓ బోధకుడా, ఈ వాక్యము పరిశుద్ధాత్మ యొక్క దేవుని సంపూర్ణత మరియు కుమ్మరింపు అని మీరు ఎలా చెప్పగలరు అని మీరు నన్ను అడగవచ్చును? అయితే యేసు ఇలా చెప్పెను:

***యోహాను 7:38-39** < **నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను, తనయందు విశ్వాసముంచు వారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు.*** >

## పరిశుద్ధాత్మ ఇంకా బయటకు అనుగ్రహించబడలేదు

సహోదరులారా, మేము చెప్పుచున్నదేమనగా ఇటువంటి కొల పరిమాణములో పరిశుద్ధాత్మ ఇంకా మనకు అనుగ్రహింపబడలేదు. కావున పై లేఖనములో యేసు మాట్లాడుచున్న భావమేమనగా పరిశుద్ధాత్మ యొక్క సర్వసంపూర్ణతను గూర్చి; పరిశుద్ధాత్మ యొక్క ఆ మహాగొప్ప కొలపరిమాణం ఇంకా బయటకు ఇవ్వబడలేదు. ఈ నదీ జలములు లాంటి కొలత ఇంకా బయటకు అనుగ్రహింపబడలేదు. ఇదియే పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు మరియు ఇది ఇంకా రావలసియున్నది.

ఈ ఆత్మ యొక్క కుమ్మరింపు లేక కొలపరిమాణమును గూర్చి లేఖనాలలో వివిధ రకాలైన పదాలు వాడబడ్డాయి. పరిశుద్ధ గ్రంథములో వివిధ రకాలైన మాదిరులు ఉన్నవి అయితే ఇవన్నియూ కలిసికట్టుగా ఒకే వాగ్దానమును గూర్చి సంబంధించినవి. అది పెంతుకోస్తు దినమున దిగి వచ్చినపుడు ఆ కొల పరిమాణం మూర అనేది మూలరాయిగా పిలువబడినది. అది మూలరాయిగా ఎందుకు పిలువబడినది? అది మూలరాయిగా ఎందుకు పిలువబడినదనగా సంఘము యొక్క పునాది అక్కడ స్థాపితమైనది గనుక. ఎందుకనగా ఏ భవనమునైనా కట్టేముందుగా పునాది కొరకు మొట్టమొదటిగా ఒక పునాది రాయిని లేక మూలరాయిని వేయవలసియున్నది.

యేసు చెప్పెను: “ఇల్లు కట్టువారు నిషేదించిన రాయి మూలకు తలరాయియాయెను...”

అయితే మూల యొక్క తల మాత్రము పెంతుకోస్తు దినమున వచ్చిన దేవుని యొక్క మహాగొప్ప శక్తియైయున్నది అయితే వారు ఆ యొక్క రాతిని తృణీకరించారు; యేసే ఆ రాయి అయి ఉన్నాడు.

***మార్కు 12:10-11:*** < ***ఇల్లు కట్టువారు నిరాకరించిన రాయి***
***మూలకు తలరాయి ఆయెను***
***ఇది ప్రభువు వలననే కలిగెను***
***ఇది మన కన్నులకు ఆశ్చర్యము*** >

## మూలరాయి మరియు తలరాయి - ఏడు సద్గుణాలు

సంఘము యొక్క మూలరాయిగా పిలువబడే అది, వెనుకన అది, పరిశుద్ధాత్మ కుమ్మరింపుయైయున్నది. నేడు మనకు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు వాగ్దానము చేయబడినది మరియు అది తలరాయికి ఒక మాదిరిగానున్నది. అయితే మనము తలరాయిని పొందుకొనబోవుచున్నాము. ఈ ప్రవచనం ప్రవక్తకు అనుగ్రహించబడినది

“తలరాయి రాబోవుచున్నది మరియు మనము ఒక సహజాతీతమైన సంఘము (Super Church) గా మారబోవుచున్నాము” (సంఘకాలముల గ్రంథము పేజి 171).

ఆ యొక్క తలరాయిని మనము ఎలా పొందుకొనవలెనో ప్రవక్త ఒక సంపూర్ణమైన పాఠమును మనకు బోధించియున్నాడు.

దేవుని ప్రవక్త చెప్పినదేమనగా, నీకు ఏడు సద్గుణాలు అమర్చబడబోవుచున్నవని. పిమ్మట నీ మీదకు మూతరాయి లేక యేసుక్రీస్తు అనే తలరాయి రాబోవునని. పిమ్మట నీవు జీవముగల దేవుని యొక్క జీవము గల నివాస స్థలముగా మరియు గుడారముగా మార్చబడబోవుచున్నావు అప్పుడు దేవుడు నీలోపటే కదులుచూ, నడుచుచూ మాట్లాడుతాడు.

“ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము” అనే ఆ యొక్క వర్తమానమంతా ఈ యొక్క వర్తమానమునే నిశ్చయం చేస్తున్నది. అనగా ఆ యొక్క మూతరాయి నీ పైకి వచ్చుటకు ముందుగానే నీలోపట అనగా ఆ యొక్క మూతరాయి నీ పైకి వచ్చుటకు ముందుగానే నీలోపట ఆ ఏడు సద్గుణాలన్నియూ ఉండవలసిన అవసరమున్నది. మూతరాయి మరియు కుమ్మరింపు రెండునూ ఒకే విషయమై ఉన్నవి. మరియు యేసును మరణములో నుండి లేపిన దేవత్వము కూడా అదే అయి ఉన్నది. దీనిని అర్థము చేసుకొనుటలో మీరు దయచేసి తప్పిపోవద్దు సుమా.

## కుమ్మరింపునకు సంబంధించి వివిధ రకాలైన పదాలు

దేవుని యొక్క ఆ మహాగొప్ప వాగ్దానమున గూర్చి అనేకమైన పదాలు వాడబడ్డాయి. అయితే ఈ అంత్యకాల వధువుకు త్వరలో రాబోయే దేవుని యొక్క ఆ మహాగొప్ప వాగ్దానమును గూర్చి వాడబడిన పదమేదనగా “కడవరి వర్షము”.

మూఢ భక్తిగల ప్రపంచ వ్యాప్తముగానున్న కొంతమంది బుద్ధిహీన విశ్వాసులు చెప్పుచున్నదేమనగా దేవుని వాక్యమే ఆ యొక్క కడవరి వర్షమని. మరియు సహో॥ బ్రాన్‌హాం గారు తీసుకువచ్చిన దేవుని యొక్క వాక్యమే ఆ కడవరి వర్షమని వారు అబద్ధము చెప్పుచున్నారు. అయితే కడవరి వర్షమనగా దేవుని వాక్యము కాదుగానీ దేవుని యొక్క ఆత్మయై ఉన్నది. దీనిని గూర్చి దేవుని ప్రవక్త చెప్పినదేమనగా:

### <u>కడవరి వర్షము ప్రపంచమును తుడుపుపెట్టును</u>

⋆ **ప్రవక్త మాట:** ఇప్పుడు, వారు చేయుటకు ప్రయత్నించుచున్నదేమనగా, వారు కడవరి వర్షమును ఉత్పత్తి చేయుటకు ప్రయత్నించుచున్నారు. అది బుద్ధిహీనత. ఎందుకనగా సహోదరుడా, ఆ కడవరి వర్షము ప్రపంచమును

ఊడ్చివేయును. (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318 ఉ॥ ).

నేను చెప్పుచున్నదేమనగా, ఆ తలరాయి ప్రపంచమును తుడిచివేయును. కుమ్మరింపు ప్రపంచమును ఊడ్చివేయునని నేను చెప్పుచున్నాను. మరియు ఆ యొక్క కడవరి వర్షము వచ్చినపుడు,... మరలా కదిలింప జేయు ఒక శక్తి రావలసిన అవసరమున్నదని మనకు తెలియును.

### తొలకరి వర్షము తరువాతనే కడవరి వర్షము వచ్చును

★ **ప్రవక్త మాట:** ...తొలకరి వర్షము తరువాతనే ఆ యొక్క కడవరి వర్షము దిగివచ్చును, తొలకరి వర్షమనగా ఉపదేశపు (బోధన) వానయై ఉన్నది. (సంఘకాలముల గ్రంథము పేజి 377).

ప్రియమైన దేవుని పిల్లలారా, ప్రవక్త ఈ చివరి దినాలలో ఒక వర్తమానముతో వచ్చాడు కావున అదియే మన యొక్క ఉపదేశపు వర్షము; విత్తనములు విత్తబడ్డాయి మరియు ఆ విత్తనములు కడవరి వర్షము కొరకు ఎదురుచూచుచున్నవి. కడవరి వర్షమనగా మూతరాయి; కడవరి వర్షమనగా పొర్లిపొర్లి ప్రవహిస్తున్నటువంటి నదీ జలములు అయితే దానిని మనము వధువు భాషలో చెప్పాలంటే "గురుతు" అయి ఉన్నది. కావున ఇవన్నియు ఒకే విషయానికి సంబంధించినవి.

గురుతు, అనేది పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపుయై ఉన్నది. మనము ఆ కడవరి వర్షమును గురుతుగా ఎందుకు చెప్పుచున్నామనగా అది ఒక మాదిరిగానున్నది. మూతరాయి అనగా అదే. అనగా పరిశుద్ధాత్మ కుమ్మరింపుయే. కడవరి వర్షమనగా అదియే; అయితే ఇది లేఖనాలలో వివిధ రాకలైన మాదిరిలతో ఉన్నది. కావున ఆ విషయాలన్నీ ఇంకనూ రాలేదు. అవి ఇప్పుడు ఇంకా మనమధ్య లేవు. కావున అవి ఉన్నవని, రాబోవుచున్నవని, వాటికొరకు మేము సమస్త వర్తమాన ప్రపంచముతో పోరాడుచున్నాము. అయితే అది వచ్చునపుడు, మన యొక్క మృతతుల్యమైన శరీరములను మార్చును; మరియు అది వచ్చునపుడు భూమి మీద కొన్ని రకాలైన ప్రదర్శనలను చేయును.

## ప్రత్యక్షపరచబడే దేవుని కుమారుల కొరకు కుమ్మరింపు అవసరం

ఇచ్చటనున్న ఈ విషయమును మీ లోపలికి చొప్పించనివ్వండి. భూమి మీద దేవుని కుమారులను ప్రత్యక్షపరిచే శక్తి ఇదియే. అయితే ఇది ఎక్కడ ముడిపెట్టబడి ఉన్నదో మీకు తెలుసా? వారు ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులుగా ఎందుకు పిలువబడుచున్నారు? ఎందుకనగా వారు ఏదో ఒకటి ప్రత్యక్షపరచబోవుచున్నారు (ప్రదర్శించబోవుచున్నారు) గనుక! వారు ఏదో ఒక దానిని ప్రపంచానికి చూపించబోవుచున్నారు. చూడండి, యేసు ఒక ప్రత్యక్షపరచబడిన (ప్రదర్శింపబడిన) దేవుని కుమారుడు. మీకు అభ్యంతరం లేకపోతే నేను ఇంకొక మాట చెప్పెదను, అదేమనగా, సహో॥ బ్రాన్‌హాం గారు కూడా ప్రత్యక్షపరచబడిన ఒక దేవుని కుమారుడు (Manifested Son Of God) అవునండి. పేతురు ప్రత్యక్షపరచబడిన ఒక దేవుని కుమారుడు; పౌలు ఒక ప్రత్యక్షపరచబడిన ఒక దేవుని కుమారుడు ఎందుకనగా వీరంతా సువార్తను ప్రత్యక్షపరిచారు లేక ప్రదర్శించారు. వారంతా దేవుని యొక్క వాగ్దానములను బయలుపరుస్తూ అనగా మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సువార్తలో ఉన్నదానిని ప్రదర్శించారు. కావుననే వారు ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులుగా పిలువబడ్డారు. ఇప్పుడు ఈ సర్వజగత్తు కూడా దేవుని కుమారుల ప్రదర్శన కొరకు మూల్గుచూ రోధించుచున్నది.

అయితే నేను చెప్పుచున్నది జాగ్రత్తగా వినండి, మనము మాట్లాడుచున్న ఈ గురుతు రాకున్నా, ఈ భూమి మీద దేవుని కుమారులు ప్రత్యక్షపరచబడలేరు. ఈ కుమ్మరింపు వచ్చినంత వరకు, ఈ కడవరి వర్షము వచ్చినంత వరకు, వధువులోనికి దేవత్వము యొక్క సంపూర్ణత వచ్చినంత వరకు, మూతరాయి వచ్చినంత వరకు భూమిమీద దేవుని కుమారులు ప్రత్యక్షపరచబడుట జరుగదు. ఇది చాలా స్పష్టమైనటువంటి విషయము. ఒక బుద్ధిహీనుడు కూడా దీని విషయములో తప్పులోనికి వెళ్లకన్నా, అర్థము చేసుకొనుటకు ఇది సామాన్యమైన విషయము కాదా?

రాబోవుచున్న ఆ యొక్క శక్తి రాకున్నా మృతుల పునరుత్థానము కొరకు ఎదురుచూస్తూ, సజీవుల శరీర మార్పు కొరకు ఎదురుచూస్తూ మరియు ఎత్తబాటుకొరకు ఎదురుచూస్తూ కూర్చోవటం అనేది ఒక బుద్ధిహీనుడు

మాత్రమే చేయగలడు. అట్టివాడు ఒక మృతమైన అవిశ్వాసి, అవునండి! కావున దీని ఆధారముగా మేము ప్రతీ భిన్నబోధకునీ తప్పు అని ప్రకటిస్తున్నాము, ప్రపంచములోనున్న ప్రతీ అవిశ్వాసినీ మేము సవాలు చేస్తున్నదేమనగా అట్టి శక్తి లేకున్నా సమాధిలోనుండి మృతులు ఎలా బయటకు వస్తారో చూపించండి. రాబోవుచున్న శక్తి లేకున్నా మన శరీరములు ఎలా మార్పు చెందుతాయో చూపించండి. అట్టి శక్తి రాకున్నా (లేకున్నా) ఈ భూమి మీద దేవుని కుమారులు ఎలా ప్రత్యక్షపరచబడతారో నాకు చూపించండి.

కావున నేను ఇప్పుడు చెప్పుచున్నదేమనగా, సంఘమునకు అట్టి శక్తి రాబోవుచున్నది కావున ఖచ్చితముగా దానిని మనము పొందుకొనవలెను లేనిచో మరణిస్తాము! "ప్రభువు ఆ దినము రావటాన్ని తగ్గించనిచో మనమందరము నశిస్తాము" (అనగా ఆ దినము వేగముగా వస్తుందని అర్థము-తెలుగు తర్జుమాదారుడు). మన కోరికలు, ఆశయాలు మరియు లక్ష్యాలు అన్నియూ రాబోవుచున్న ఆ దేవుని యొక్క వాగ్దానము మీదనే కేంద్రీకరించాలి.

స్నేహితులారా, నేను ఇప్పుడు రెండుసార్లు నిరూపించబోవుచున్నదేమనగా ఎందుకనగా ఇదివరకే నేను ఒకసారి దీనిని గూర్చి నిరూపించాను కావున ఆ యొక్క కుమ్మరింపు రాకున్నా, వధువుకు ఆ యొక్క ఉజ్జీవము ఉండబోదు. ఆ కుమ్మరింపు రాకుండా ఎత్తబాటు ఉండనే ఉండదు. కావున ఇప్పుడు నేను మీకు నిరూపిస్తున్నదేమనగా ఆ కుమ్మరింపు రాకున్నా మన శరీరములు మార్పు చెందబోవు. ఆ కుమ్మరింపు రాకున్నా, చనిపోయిన వారి పునరుత్థానము జరుగదు. నేను మీకు మరలా నిరూపిస్తున్నదేమనగా ఆ కుమ్మరింపు లేకుండగా దేవుని కుమారులు ప్రత్యక్షపరచబడుట ఉండదు.

ఈ ప్రత్యక్షపరచబడే దేవుని కుమారులు అనగా మనందరి కొరకు ఈ ప్రపంచము మూల్గుచున్నది. భవిష్యత్తులో ప్రత్యక్షపరచబడబోవు దేవుని కుమారులు ఎవరో కాదుగానీ మనమే అయితే అలాంటి దేవుని కుమారులు మనవలె సర్వప్రపంచ వ్యాప్తముగా కూడా ఉన్నారు. అయితే మనమంతా ఇంకా దేవుని కుమారులుగా ప్రపంచానికి ప్రదర్శింపబడలేదు. ప్రియులారా గమనించండి, ప్రత్యక్షపరచబడబోవు దేవుని కుమారులు వచ్చెదరని నేను చెప్పుచున్నప్పుడు, వారు అక్కడ నుండి, ఇక్కడనుండి, ఎక్కడో నుండి మా వద్దకు వస్తారు గనుక వారిని మేము చూసి సంతోషిస్తాము అని తలంచవద్దు. లేదండి, నీవు కూడా వారిలో ఒకనివి. అయితే నీవు ఇంకా ప్రత్యక్షపరచబడలేదు. <u>ఇప్పుడు నీవు దేవుని కుమారుడవు అయితే నీవు ఇంకా బయటకు ప్రదర్శింపబడలేదు</u>. నేడు ఇచ్చట కూర్చొని ఉన్న ఈ యొక్క దేవుని కుమారులు, వారు నేడు ఇచ్చట కూర్చొని ఉన్న ఈ యొక్క దేవుని కుమారులు, వారు నేడు ఎందుకొరకు ఈ భూమిమీద జన్మించారో ఇంకా వారు తెలుసుకొనలేదు, అయితే ఆ శక్తి వారిని తాకినప్పుడు, నీవు ఏదో ఒకటి తప్పక చూచెదవు. దేవుడు వారిని బయలుపరుస్తాడు.

***1వ యోహాను 3:2*** < ***ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము*** >

సమస్త ప్రపంచము రోధిస్తున్నది - సమస్త పక్షులు, సమస్త జంతువులు మరియు సమస్త పుష్పములు కూడా. అవును, సమస్తమునూ రోధిస్తున్నవి. మహా సముద్రములు మరియు సర్వసృష్టి ఈ భూ ఉపరితలము మీద జీవిస్తున్న సమస్త మానవజాతి వారిలోపటే వారు మూల్గుచున్నారు అయితే వారు దేనికొరకు మూల్గుచున్నారో వారికి తెలియదు. వారు దేనికొరకు మూల్గుచున్నారో సహో॥ పౌలు గారు గుర్తించారు కావున ఆయన ఇలా చెప్పాడు:

***రోమా 8:22-23*** < ***సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదన పడుచున్నదని యెరుగుదుము. అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలములనొందిన మనము కూడ దత్త పుత్రత్వము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము.*** >

## కుమారులు ప్రత్యక్షపరచబడుటకు ఏడు ఉరుములు మరియు తలరాయి

ప్రత్యక్షపరచబడే ఈ కుమారులు రంగము మీదకు వచ్చునపుడు వారిని గూర్చి దేవుని ప్రవక్త కొన్ని చిన్న చిన్న

ఉదాహరణలు ఇచ్చారు. వాటిలో కొన్ని విషయాలనే నేను ఇప్పుడు ఇక్కడ ముడిపెడుచున్నాను. ఈ యొక్క ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులు ఏడు ఉరుముల ద్వారా బయలుపరచబడుదురు ఎందుచేతననగా ఏడు ఉరుములు మరలా తలరాయిని తీసుకువచ్చునని ఆయన చెప్పెను. వారు దేనిని బయలుపరిచెదరు? ఈ యొక్క అంత్యకాల వధువుకు కేవలం ఒకే ఒక పరిచర్య వాగ్దానము చేయబడినది అదేమనగా "పలుకబడిన మాట పరిచర్య".

సహో॥ బ్రాన్‌హాం గారు ఆయన యొక్క పరిచర్యలో ఒక్క పరిచర్య దశ గుండా వచ్చిరి, పిమ్మట రెండవ పరిచర్య గుండా మరియు మూడవ పరిచర్య గుండా -- ఆ యొక్క మూడవ పరిచర్యయే "మూడవ లాగుడు" (పలుకబడిన మాట యొక్క శక్తి పరిచర్య) ప్రత్యక్షపరచబడే దేవుని కుమారులు దేవుని యొక్క వాక్య శక్తిని పలుకుట ద్వారా ప్రదర్శించెదరు మరియు వారికొరకు సర్వసృష్టి రోధిస్తూ మూలుగుచున్నది. మాట పలికే పరిచర్య అంటే అదియే. అది ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారుల ద్వారా మాత్రమే వస్తుంది.

ప్రస్తుతము ఈ భూ ప్రపంచము మీద ఉన్నటువంటి, మనము చూస్తున్న, వినుచున్న మరియు చదువుచున్న అనేక రకాలైన భయంకరవ్యాధులు ఈ పరిచర్య దశకొరకే కనిపెట్టుచున్నవి. నేడు ఈ భూమి మీద ఎంతమంది AIDS రోగులున్నారో చూచారా. ఇప్పుడు నాలుగు కోట్లకు పైగా AIDS రోగులున్నారు! ఇదిగాక AIDS పేషెంట్స్‌గా తమ్మును తాము చెప్పకొనని వారు ఇంకెంతమందో? ఈ సంవత్సరము గతించేలోగా ఈ రోగులు ఇంకా ఎంతమందికి ఈ వ్యాధిని అంటచేస్తారో? కావున అప్పుడు ఈ సంఖ్య ఎనిమిది కోట్లకు చేరుకొని అనేకమంది ఆ రోగము యొక్క బారిన పడతారు. అయితే ఇవన్నియు ఏదో అనుకోకుండా అకస్మాత్తుగా జరుగుచున్న విషయాలు మాత్రము కాదు ఎందుకనగా దేవుని యొక్క ప్రవక్త దీనిని గూర్చి ముందుగానే చెప్పాడు. ఆయన కాలములోనున్న భయంకర క్యాన్సర్ వ్యాధి మన కాలములోనున్న ఈ యొక్క వ్యాధితో పోలిస్తూ, ఆ యొక్క క్యాన్సర్ వ్యాధి ఈ యొక్క వ్యాధి ముందు ఒక పంటి నొప్పి మాత్రమే అని చెప్పారు.

## <u>రాబోవుచున్నదానికి క్యాన్సర్ వ్యాధి కేవలం చిన్న పంటినొప్పి మాత్రమే</u>

* **ప్రవక్త మాట 88:** కేన్సర్ అనేది ఏదో ఒకటని మీరు అనుకొనుచున్నారా? పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా ఒక వ్యాధి రాబోవుచున్నది, మరియు వారి యొక్క శవములు పాడైపోయే ముందుగానే తేనెటీగల లాంటి పురుగులు వారిని తినివేస్తాయి. రాబోవుచున్న దానికి ఈ క్యాన్సర్ కేవలం పంటినొప్పి మాత్రమే. అయితే గుర్తుంచుకొనండి, రాబోవుచున్న ఆ యొక్క భయంకరమైన వ్యాధి దేవుని యొక్క ముద్ర గల వారిని ముట్టుకొనలేదు. దానికొరకే ఇప్పుడు మనము శ్రమించుచున్నాము మరియు రాబోవుచున్న ఈ యొక్క భయంకరమైన తెగుళ్లు రాకముందే మనము దేవుని రాజ్యములోనికి మన స్థానం ప్రకారముగా పెట్టబడవలసియున్నది. (పుత్ర స్వీకారము 60-0522 సా॥ ).

## AIDS (ఎయిడ్స్) - సొదొమ మరియు గొమొఱ్ఱాల యొక్క శాపము

AIDS యొక్క మహమ్మారి అంటురోగము గూర్చి ఒకసారి మీరు ఆలోచించండి! తిష్టవేసుకొని ఉన్న అనేక వ్యాధులలో ఇది ఒక్కటని నేను నమ్ముచున్నాను; మరియు ఇది సొదొమ మరియు గొమొఱ్ఱాల యొక్క వ్యాధిగా మీకు తెలుసు. ఒకసారి ఒక వార్త, వార్తా పత్రికలలో ప్రచురింపబడినది. అదేమనగా, ఒక యవ్వనస్థుని యొక్క సమాధిని (మమ్మీని) త్రవ్వారు అయితే మన ప్రభువు ఏ యొక్క సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణములను అగ్నితో కాల్చివేసాడో ఈ శవం అక్కడనుండే వచ్చినదిగా వీరు కనుగొన్నారు. అయితే ఆ చనిపోయిన యవ్వనస్తుడు AIDS ద్వారా చనిపోయినట్లుగా నిరూపించారు. ఈ ప్రపంచం మీదనున్న ప్రజలకు ప్రభువు ఇచ్చే శిక్షలను మీరు గమనిస్తున్నారా--గతములో అనగా సొదొమ, గొమొఱ్ఱా పట్టణాలలో, ఆ కాలములో అట్టివారికి వచ్చిన అదే భయంకర వ్యాధిని ఈ కాలములో కూడా ప్రభువు వీరికి పంపాడు. అది ఎక్కడ ప్రారంభమైనదో చూడండి. అది పురుష సంయోగుల (Homosexuals) మధ్యలో అనగా సొదొమీయులు మధ్యనే ప్రారంభమైనది! కావున ఇది ఒక వ్యాధి; ప్రస్తుతము ఈ భూమి మీదనున్న ప్రజలకు ఇది గొప్ప శాపము! అయితే ఈ యొక్క శాపమైన AIDS వ్యాధి అమాయకులుగా జన్మిస్తున్న చిన్న శిశువులకు కూడా వస్తున్నది. ప్రియమైన దేవుని పిల్లలారా వినండి, **<u>ప్రత్యక్షపరచబడబోవుచున్న ఈ</u>**

**యొక్క దేవుని కుమారులు ఈ భయంకరమైన వ్యాధిని ఆపుచేసే శక్తిని కలిగియుందురు.** ఇటువంటి రోగులతో మనము వ్యవహరించబోవుచున్నాము. నేను నమ్ముచున్నదేమనగా, ఈ ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారుల ద్వారా ఇటువంటి శక్తి రాబోవుచున్నదని. ప్రియులారా, వ్రేలికొనతో, పలుకబడిన మాట శక్తితో ఇచ్చట AIDS వ్యాధితో ఎదురుచూస్తున్న రోగులను ప్రభువు సునాయాసంగా స్వస్థపరచగలడు. నేటి విజ్ఞానశాస్త్రము (Science) ఈ వ్యాధి విషయంలో మూగబోయింది అనగా ఈ వ్యాధికి శాశ్వత నివారణ కనుగొనలేకపోయిరి. అయితే మన ప్రభువు ఈ గొప్ప భయంకర వ్యాధిని కేవలం ఒక్క చిటికెతోనే "స్వస్థపడండి, స్వస్థపడండి, స్వస్థపడండి, స్వస్థపడండి" అని బాగుచేస్తాడు. పిమ్మట వారు మొత్తముగా బయటకు వెళ్తారు. అవును, అది ఒక దివ్యమైన చలనశక్తిగా ఉంటుందని నను నమ్ముచున్నాను!

కావున వారు ఇప్పుడు కేవలం ఈ వ్యాధులను స్వస్థపరచుట మాత్రమే కాదుగానీ ప్రకృతిని కూడా నియంత్రించెదరు... వారికొరకు సమస్త సృష్టి మూలుగుచున్నది... సువార్తను తృణీకరించినందుకు గాను ఈ భూమి మీద కొన్ని విషయాలు జరగబోవుచున్నవి. ఆ కాలములో దేవుని కుమారులు తుఫానును కూడా రప్పించగలరు. వారు దేశములను శపించే శక్తి కలిగియుందురు మరియు కరువును సహితం రప్పించగలరు. ప్రజలను వ్యాధులతో శపించగలరు. గత అపొస్తలుల కార్యముల గ్రంథములో అనగా కృపాయుగంలో ఏమి జరిగినదో చూడండి అయితే రాబోవుచున్న ఈ యొక్క పరిచర్య ఒక తీర్పు పరిచర్యగా ఉంటుంది మరియు ఇది పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా వస్తుంది మరియు దీనిలో శాపాలు & ఆశీర్వాదాలు ఉంటాయి. రాబోవుచున్న ఈ యొక్క దేవుని కుమారులు ఎలా ప్రవర్తించుదురో సహో॥ బ్రాన్‌హాం గారు కొన్ని ఉదాహరణలు చెప్పారు.

### <u>ప్రత్యక్షపరచబడే దేవుని కుమారులు - పలుకబడే మాట యొక్క పరిచర్య</u>

* **ప్రవక్త మాట:** మీరు ఆదికాండము వద్దకు అనగా ప్రారంభము వద్దకు తిరిగి వెళ్లండి; అది ఏమిటి? ఇప్పుడు, ప్రపంచము మరియు సృష్టి మూలుగుచూ రోధిస్తున్నది; సమస్తమునూ దేనికొరకు కదులుచున్నది? దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు, ఆ నిజ కుమారులు, జన్మించిన కుమారులు, నింపబడిన కుమారులు కేవలం ఒక్క మాట పలికినచో, ఆ మాట నెరవేరుతుంది. దానికి మనము చేరువలో ఉన్నామని ఇప్పుడు నేను నమ్ముచున్నాను. అవునండి, ఈ పర్వతముతో మాట్లాడుము అది అలా జరుగును. "సహోదరుడా, పలాన పలాన దానిని నేను కోరుచున్నాను--ఒక పలాన విషయం జరిగినది. నేను యేసుక్రీస్తులో ఒక విశ్వాసిని".

"నేను దీనిని మీకు ప్రభువైన యేసుక్రీస్తు నామంలో అనుగ్రహించుచున్నాను". ఆమేన్. ఒక ప్రత్యక్షత లేక ప్రదర్శన రాబోవుచున్నది... ఓ, ఎదురుచూచుట, రోధించుట, దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సమస్త సృష్టి ఎదురుచూచుచున్నది... దేవుడు దీనిని ఆదిలోనే అభిషేకించాడు. ఆయన మనిషికి అధికారమిచ్చాడు. (పుత్ర స్వీకారము 60-0522 సా॥ ).

## సంఘము యొక్క మూడవ లాగుడు యొక్క ప్రదర్శన కొరకు పరిశుద్ధాత్మ కుమ్మరింపు

ఇప్పుడు మూడవ లాగుడు, పలుకబడిన మాట పరిచర్య అనునవి సహో॥ బ్రాన్‌హాం గారి కొరకు కాదు గాని మీరు గమనించారా? అయితే ఆయన దానిని తన జీవిత కాలములో ఐదుసార్లు ప్రదర్శించాడు. ఎందుకనగా ఆయన చేసినది ఈ అంత్యకాలములో సంఘము ఏమి చేయబోవుచున్నదో అనేదానికి ఒక మాదిరిగానున్నది. ఇక్కడ ఈ అంత్యకాలములోనున్న ప్రత్యక్షపరచబడే దేవుని కుమారులే మూడవ లాగుడును ప్రదర్శిస్తారు. **వారు అప్పుడు ఏడు ఉరుములను (ఏడవ ముద్రను) కలిగి ఉంటారు.** వారు అప్పుడు ఉరుముల యొక్క కుమారులుగా ఉందురు. వారంతా ఈ యొక్క గొప్ప శక్తిని కలిగిఉంటారు. స్త్రీలు మరియు పురుషులకు వరాలు అనుగ్రహింపబడతాయి మరియు వారు ఈ యొక్క మూడవ లాగుడు యొక్క శక్తిని ప్రదర్శిస్తారు.

దాని యొక్క క్రమమేదనగా: A) ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు వచ్చునపుడు, అది ఒక ఉజ్జీవమును తీసుకువచ్చును. B) ఆ యొక్క ఉజ్జీవము ప్రారంభమైనపుడు, ఆ యొక్క ప్రత్యక్షపరచబడే దేవుని కుమారులు

మూడవ లాగుడు యొక్క శక్తిని ప్రదర్శిస్తారు. C) ఇదివరకెన్నడూ ఈ భూమి మీద కనీ వినీ ఎరుగని గొప్ప కొలతతో పలుకబడిన మాట యొక్క గొప్ప శక్తిని ప్రదర్శిస్తారు. దీనిని గూర్చి దేవుని ప్రవక్త సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా:

## మనము ఇంకా ఆ శక్తిని చవిచూడలేదు-సంఘములోనికి పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి రాబోవుచున్నది

∗ **ప్రవక్త మాట:** E-38, సంఘములోనికి ఒక రకమైన శక్తి పెట్టబడబోవుచున్నది మరియు అది ఇప్పుడు లోనికి వచ్చుచున్నది అనగా పరిశుద్ధాత్మ ప్రజలను ఎంతో ఎక్కువగా అభిషేకిస్తుంది, వారు ఒక మాటను పలికి మరియు దాని ద్వారా ఒక దానిని సృష్టించేవరకు. అది ఇప్పుడే సంఘములోనికి అనగా అటువంటి శక్తి ఇప్పుడే రావటం మనమింకా చూడలేదు... ఈ పర్వతముతో మాట్లాడుము అది కదిలిపోవును... సంఘమును ఉంచవలసిన స్థానములోనికి ఉంచుట, అనగా అక్కడ సంఘములోనికి పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి దిగివస్తుంది. ( మీరు ఆయనను వినండి 60-0313).

## దాని యొక్క శక్తి సంపూర్ణతలో ప్రదర్శింపబడుటకు మూడవ లాగుడు

∗ **ప్రవక్త మాట:** ...అయితే ఆ యొక్క సమయము వచ్చునపుడు, ఆ యొక్క శ్రమ దిగివచ్చినపుడు, అప్పుడు నీవు చూచెదవు అయితే ఇప్పుడు దానిని తాత్కాలికంగా చూచారా అయితే అది చూచారా, అయితే అది శక్తిలో మరియు సంపూర్ణతలో ప్రదర్శింపబడుతుంది. (యేసు వైపు చూచుట 63-1229).

మనము  దానిని పొందుకొనుట కొరకు వరుసలోనున్నాము. దాని కొరకు సిద్ధపడుచూ ఉన్నాము. మీ యొక్క ప్రాణము, మీ యొక్క హృదయము, మీ యొక్క ఆత్మ ఖచ్చితముగా ఒక ప్రత్యేకమైన శక్తి క్రిందకు రావలసియున్నది. అట్టి చలన శక్తి కొరకు మీరు తర్ఫీదు పొందవలసియున్నారు. అయితే అది పలుకబడిన మాట ద్వారా మాత్రమే రాబోవుచున్నది!

అచ్చట పడివున్న కొంతమంది రోగులు వైద్య శాస్త్రము ఏమీ చేయలేకపోవుచున్నది నేడు ప్రపంచము చుట్టూ కోట్ల కొలదిగా రోగులు పడియున్నారు. కావున వారంతా ఈ పరిచర్య వచ్చుట కొరకు ఎదురుచూస్తున్నారు. అవును, ఏదో ఒక అవకాశము ద్వారా దేవుడు దీనిని చేయడు.

కావున ఇప్పుడు ఈ యొక్క ప్రత్యక్షపరచబడబోతున్న దేవుని కుమారుల కొరకు మనము ఎంతో సంతోషంతో ఎదురుచూస్తున్నాము. అయితే స్నేహితుడా, మీరు అటువైపుగా చూడవద్దు. ఎందుకనగా నీవు నేడే ఒక దేవుని కుమారుడిగా ఉన్నావు. రాబోవుచున్న దేవుని కుమారులను గూర్చి నేను చెప్పునపుడు అది మీరే అని నా భావము. ఈ దేవుని యొక్క వాగ్దానమును నమ్ముచున్న ప్రతీ ఒక్కరు అనగా వివిధ దేశాలలోనున్నవారు, వివిధ స్థలాలలోనున్నవారు నేడే మీరు దేవుని కుమారులుగా ఉన్నారు అయితే మీరు ఇంకా దేవుని కుమారులుగా ప్రత్యక్షపరచబడలేదు. ఎందుకనగా నిన్ను ప్రత్యక్షపరచుటకు ఏదో ఒకటి నీ మీదకు రావలసియున్నది. నిన్ను ప్రదర్శించేది ఏదనగా దేవుని యొక్క శక్తి మాత్రమే. అది దేవుని వాక్యమును మరియు ఆరీతిగానే నీవు దేవుని కుమారునిగా ప్రత్యక్షపరచబడబోవుచున్నావు (లేక) ప్రదర్శింపబడబోవుచున్నావు.

నేడు సర్వ ప్రపంచ వ్యాప్తముగా అనేకమంది అబద్ధీకులున్నారు మరియు వారు ఇప్పుడే ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులుగా ఉన్నామని చెప్పుకొనుచున్నారు అయితే వారు ఇప్పుడే ప్రత్యక్షపరుస్తున్నది ఏమనగా వ్యభిచారము, జారత్వము, టి.వి. మరియు ఆటపాటలు. ఇవి చేస్తూ వారు ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులుగా చెప్పుకొనుచున్నారు అయితే అది ఎంత అబద్ధమో చూశారా.

నీవు పంపగలిగినచో నా కొరకు వర్షం పంపగలవా? నీవు నేడు నిజముగా ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారునివైనచో నా పైకి వర్షం పంపగలవా? ఈ స్థలము చాలా వేడిగా ఉంది గనుక మా కొరకు వర్షము పంపుము. అవును, నీవేమీ చేయలేవు **అయితే ప్రత్యక్షపరచబడిన ఒక నిజ దేవుని కుమారుడు మాత్రము ఏలియా వలె శక్తిని కలిగిఉంటాడు.** ఏలియా మూడున్నర సంవత్సరములు వర్షం పడకుండునట్లు ఆకాశమును మూసివేసెను

అయితే పిమ్మట ఒక దినమున ఆయన మరలా వచ్చి ఇలా చెప్పెను, “వర్షము పడవలెనని నేను ఆజ్ఞాపిస్తున్నాను!” దానికి ముందుగా ఆయన చెప్పినదేమనగా నేను దానిని పిలిచేవరకు మంచుగాని వర్షముగాని కురవటానికి వీలులేదు అని చెప్పెను. మన ప్రవక్త కూడా ఆ ఉదాహరణను చెప్పినపుడు ఆయన తన మనసులో ఏలియాను కలిగి ఉన్నాడనుటలో సందేహము లేదు.

## ప్రభువు యొక్క నామములో నేను మీకు వర్షము పంపుచున్నాను

⋆ **ప్రవక్త మాట:** 80, “ఓ, సహోదరుడా, నా యొక్క పంట అచ్చట ఎండిపోవుచున్నది. నేను ఇంతవరకు ఎటువంటి వర్షమును కలిగిలేను. అయితే ప్రభువు యొక్క నామములో నేను మీకు వర్షము పంపించెదను...?... అది మీ పంటను ఆశీర్వదించును”. ఓ, సమస్త ప్రకృతి ఎదురుచూస్తూ రోధించుచున్నది మరియు దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురుచూస్తున్నది. (పుత్ర స్వీకారము 60 -0522 సా॥ ).

మేము ఆ దినాలను చూడవలెనని ఆశిస్తున్నాము. మేము ఆ ఘడియను చూడవలెనని ఆశిస్తున్నాము. మేము దానికొరకు పోరాటముచేస్తున్నాము. అయితే దానిని మనము పొందుకొనబోయే ఒకే ఒక మార్గమేదనగా మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా మాత్రమే. వ్యక్తిగతముగా మనలో ప్రతీ ఒక్కరము రాబోవుచున్న ఈ పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనుటకు మార్గమేదనగా మన హృదయాల స్థితిని సరిచేసుకొనటమే. మేడ గదిలోనున్న వారియొక్క హృదయాల పరిస్థితి వలె మనము మన యొక్క హృదయాలను మార్చుకోవటమే. మన గృహమును మనము క్రమములో పెట్టవలసియున్నాము; మన జీవితాలను మనము క్రమములో పెట్టుకొనవలసియున్నాము మరియు ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు సిద్ధపడవలసియున్నాము.

అది వచ్చినపుడు మాత్రము దేవత్వము యొక్క సంపూర్ణత శరీరముగా వచ్చి మన మధ్య నివసిస్తుంది. నేను సమస్త సంఘ గుంపు గూర్చి మాట్లాడుచున్నాను. ఎందుకనగా ఏ ఒక్క వ్యక్తీ వ్యక్తిగతముగా దేవత్వము యొక్క సంపూర్ణతను తన శరీరమునందు కలిగి ఉండలేడు.

## క్రీస్తులో దేవత్వము యొక్క సంపూర్ణత ఉన్నది - మనమైతే దానిని కొంత కొలతలోనే కలిగియున్నాము

⋆ **ప్రవక్త మాట:** ... దేవునిలోనున్న సమస్తము, ఆయన క్రీస్తులోనికి కుమ్మరించెను; మరియు క్రీస్తులోనున్న సమస్తము, ఆయన సంఘములోనికి కుమ్మరించెను. (మీలోనున్న అతడు 63 - 1110 సా॥ ).

⋆ **ప్రవక్త మాట:** E-58, ఇప్పుడు, దేవుడు క్రీస్తుకు కొలతలేకుండా ఆత్మను అనుగ్రహించెను. అది సరియేనా? దేవుని యొక్క సమస్తమూ క్రీస్తులో ఉన్నది. ఆయన ఇమ్మానుయేలైన దేవుడు... దేవుని యొక్క సర్వస్వమూ క్రీస్తులోనున్నది. మనమైతే దానిని కొలత చొప్పున కలిగియున్నాము. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా, ఆయన దానిని కొలతలేకుండా కలిగియున్నాడు.చూచారా? కొలత లేకుండా... ఆయన ఒక అపరిమితమైన దానిని కలిగియున్నాడు. (భారతదేశపు ప్రయాణ సమాచారము 57 - 0126 B ).

# ఎత్తబాటు యొక్క క్రమము - మహిమ తరంగాలు

సమస్త వధువు కలిసికట్టుగా దేవత్వము యొక్క సర్వసంపూర్ణతను వారు వారి (ఆమె) యొక్క శరీరములో పొందుకొంటారు మరియు ఆ సమయము ఆసన్నమైనపుడు, పిమ్మట ఆ పరిచర్య చివరి దశలోనికి వచ్చినపుడు ప్రభువు భూమి మీదకు ఏడు మహిమ తరంగాలను పంపిస్తాడు. ఆ ఏడు మహిమ తరంగాలు మృతిచెందిన పరిశు ద్ధుల మీదకి వెళ్లి వారిని మేల్కొల్పును -- ఒక మహిమ తరంగము ఒక సంఘకాలమునకు. అలాగే మరియొక మహిమ తరంగము వచ్చి లవొదికయ సంఘకాలమును పైకి తీసుకువచ్చును -- అప్పుడు ఈ భూమి మీద అధికమైన శక్తి నిర్మించబడును. పిమ్మట ఫిలదెల్ఫియా సంఘకాలము మీదకు -- ఆ తరంగాలు అలా చివరి నుండి మొదటికి అనగా వెనుకకు వెళ్తుంటాయి. (అప్పుడు ఏడు సంఘకాలములలో నిద్రించిన పరిశుద్ధులు లేపబడతారు - తెలుగు తర్జుమాదారుడు). “మొదటివారు కడపటి వారగుదురు, కడపటి వారు మొదటివారగుదురు”. అదియే పునరుత్థానము

యొక్క క్రమమైయున్నది అది వెనుకకు వెళ్తూ ఉంటుంది... అయితే మొదటి సంఘకాలమునకు సంబంధించిన పౌలుగారు మరియు మిగతా సహోదరులు లేస్తారు. వారు బయటకు వచ్చునపుడు, భూమి మీదకు చాలా ఎక్కువ శక్తి వస్తుంది పిమ్మట ఆ ఏడు మహిమ తరంగాలు జీవిస్తున్న పరిశుద్ధులను తాకును అప్పుడు వారి యొక్క (మన యొక్క) సజీవ శరీరములు అమర్త్యతకు మార్పు చెందును.

ఆ చివరి సమయములోనే మనము ఎత్తబాటులోనికి వెళ్లే సమయము ఆసన్నమవుతుంది. అయితే అది ఎన్ని దినాలు, ఎన్ని వారాలలో వస్తుందో నాకు తెలియదు. కానీ ఆ సమయములో మనందరినీ మార్చుటకు ఒక ఊడ్పు / తుడుపు (Sweep) వస్తుంది. అయితే అది ఎక్కువ రోజులు కాకపోవచ్చు. అయితే అది క్రమాన్ని మాత్రము వెంబడిస్తుంది: అదేమనగా 1) వధువు యొక్క ఉజ్జీవము 2) పునరుత్థానము 3) సజీవుల శరీర మార్పు 4) ఆయనను కలుసుకొనుటకు మనము మేఘముల మీద కొనిపోబడుట (ఎత్తబాటు). పిమ్మట ఆ చివరి ఎన్నిక చేయబడిన వ్యక్తిలోనికి వచ్చినపుడు, ప్రభువు ఆ యొక్క కృపా సంహాసనమును విడిచిపెట్టి పిమ్మట ఆయన తన యొక్క భౌతిక శరీరములో ఆకాశములో ప్రత్యక్షమగును -- అదియే భౌతికమైన ప్రభువు యొక్క రాకడ అప్పుడే ప్రభువును ఆయన యొక్క చేతిగాయములతో మనము చూస్తాము -- మరియు ఆయన ఆకాశములో ప్రత్యక్షమగును; పిమ్మట దేవుని యొక్క సంఘము అనగా వధువు యొక్క అదృశ్య శరీరము -- సిలువ వేయబడిన తరువాత నుండి నిద్రించిన వధువు మరియు మనకాలము వరకు నిద్రించిన వారు మరియు మనము అందరమూ కలసికట్టుగా మేఘములోనికి కొనిపోవబడుదుము. అదియే ఎత్తబాటు.

పరిశుద్ధ గ్రంథము దానిని గూర్చి చెప్పుచున్నదేమనగా, *1వ థెస్స 4:17:* < ***ప్రభువును ఎదుర్కొనుటకు మనమందరము మేఘముల మీద కొనిపోబడుదుము లేక పట్టబడుదుము... కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము.*** >

ఇది ఒక అద్భుతమైన వాగ్దానము కాదండి? సహోదరులారా దానికొరకు మనము జీవిద్దాం. ప్రభువు ఆయన యొక్క వాక్యమునకు తన ఆశీర్వాదములు జోడించును గాక. ఆమేన్!

దేవుడు మిమ్ములను దీవించునుగాక!

-క్రీస్తునందు మీ సహోదరుడు డాల్టన్ బ్రూస్

**NOTICE**: All Message Believers who receiving our EODH Books Publications please be notified that all comments should be directed to EODH publications and not to our Distributors and Translators though some are engaged in Translation and Distribution of our Work (Nobody should fight with our Translators and Distributors) because the Author himself responsible for the Exposition of **Mr. Jackson, Mr. Omoboriowo, Mr. Ewald Frank, Mr. Vin Dayal, Mr. Jorgonson, Mr. Massock, Mr. Joseph Coleman, Mr. C.W. Woods, Mr. Richard Gan, Mr. Ran Millevo, Mr. Samuel Shindey, Mr. G.G. Purushotham, Mr. Daniel Komaravalli and many other Indian and Worldwide (International) Preachers and Heretics** and their Heriesies displayed on our Website also in our Publications in English, Hindi, Tamil, Punjabi, German, Telugu and other Language Books and EODH Author Pastor Dalton Bruce is willing and ready to entertain any CHALLENGE world wide. All that would Oppose this work should be very considerate in defending the above mentioned Heretic preachers and their Heresies. Such Defense must be Message based and Scripturally proven. We are not interested in Sarcastic Comments or their personal Opinions.

We will apprecaiate if Opposers will place their names under their coments, so if it becomes necessary to answer their questions publicly, we would have someone to

whom we will address the issue when we place it on our website or in our future books. Comments can be in either English or German. EODH understands this. However the Author with all True Ministers of the Message are not afraid of this CHALLENGE. Finally we thank all English, African, Indian and German speaking Message Belivers for their uncompromising support of your comments, words of Appreciation and Support will be Highly appreciated. The Lord Bless you all. The Author and the Asociate Ministers of Bethel (The House of God), Trinidad, West Indies are welcoming all your Questions and Comments so they should be directed and sent to my e mail address and not to Our Translators and Distributors World wide. My e-mail Id is <**mountainspring_@hotmail.com**>


***Pastor: Dalton Bruce***

**Bethel (The house of God)**

**Calcutta Road No.2, P.O.Box: 238,**

**Freeport, Trinidad, West Indies.**

**Fax: 18686360454/ Tel: +18686793281**

**e-mail: mountainspring_@hotmail.com**

**website: www.bethelthehouseofgod.net**


*****************************************

✶ ***తెలుగులోనికి, అనువదించి పంపిణీ చేయువారు:***


**పాస్టర్: డి. జాషువా ఎబినేజర్**

**ప్రభువైన యేసుక్రీస్తు సంఘం. పాతబొబ్బిలి (PO)**

విజయనగరం ( జిల్లా), Pin: 535 573

**Cell : 9848229505 / 9494238357**